

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం


సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 435 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 17 జూలై 2025 | వెల : 4/-

# స్థానిక సంస్థల ఎన్నికలు షురూ!



- ఈ ఎన్నికలు రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు కీలక పోటీగా
- ఈ ఎన్నికలను ఆగస్టులో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు, సెప్టెంబరులో గ్రామ పంచాయతీలకు నిర్వహించేందుకు ప్రణాళికలు
- రాష్ట్రంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ, పంచాయతీ స్థానాలను నిర్ధారించిన ప్రభుత్వం
- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పంచాయతీ రాజ్ శాఖ ఏర్పాట్లకు సిద్ధమైంది
- తాజాగా జడ్పీటీసీ, ఎంపీటీసీ, పంచాయతీ స్థానాల పట్ల కీలక నిర్ణయం
- రాష్టంలో గ్రామ పంచాయతీల సంఖ్య 12,778 ఉండగా, వార్డుల సంఖ్య 1,12,000గా ఉంది



## ఈ నెల 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

- ఎనిమిది బిల్లులను ప్రవేశపెట్టనున్న కేంద్రం..!
- మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనకు సంబంధించిన బిల్లు సైతం
- మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించాలని ప్రభుత్వం పరిశీలిస్తోంది
- ప్రస్తుతం ఈ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను తొలగించే ఉద్దేశం కేంద్రానికి లేదని తెలుస్తోంది

## బనకచర్లపై చర్చ జరగలేదు

- ఆ కమిటీ నివేదిక మేరకు తదుపరి చర్యలు ఉంటాయి
- కృష్ణా, గోదావరి జలాల అంశంలో ఉన్న సమస్యలపై చర్చించడానికి అధికారులు, ఇంజినీర్లతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం
- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు కడతామన్న ప్రతిపాదన చర్చకు రాలేదు
- అజెండాలో వారు కడతామనే ప్రతిపాదనే చర్చకు రానప్పుడు ఆపాలన్న చర్చే ఉండదు



న్యూఢిల్లీ

తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల అంశంలో ఉన్న సమస్యలపై చర్చించడానికి అధికారులు, ఇంజినీర్లతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ నివేదిక మేరకు తదుపరి చర్యలు ఉంటాయన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర జలశక్తిశాఖ నిర్వహించిన సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఏపీ ప్రభుత్వం నుంచి గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు కడతామన్న ప్రతిపాదన చర్చకు రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అజెండాలో వారు కడతామనే ప్రతిపాదనే చర్చకు రానప్పుడు ఆపాలన్న చర్చే ఉండదన్నారు. ఇది అపెక్స్ కమిటీ భేటీ కాదని చెప్పారు. “తెలంగాణ హక్కులను కేసీఆర్ గతంలో ఏపీకి ధారాదత్తం చేశారు. ఆయన చేసిన తప్పులను సరిదిద్దే - మిగతా3లో



## సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలి

- భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు
- బనకచర్ల ప్రాజెక్టు, ఇతర అంశాల పరిష్కారానికే కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.
- “రాష్ట్రంలో భాజపా, తెదేపా రిమోట్ పాలన కొనసాగుతోంది
- కమిటీ నిర్ణయాన్ని అంగీకరిస్తామని సీఎం రేవంత్ చెప్పడం సబబు కాదు
- బనకచర్లపై కేంద్రం భేటీయే తప్పు.. సీఎం పాల్గొనడం మరో తప్పు.



## బెంగాలీల పట్ల బీజేపీ వైఖరికి సిగ్గుపడుతున్నా

- పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ
- బెంగాలీ మాట్లాడే వారందరినీ బంగ్లాదేశీ రోహింగ్యాలు అని బీజేపీ పిలుస్తున్నది
- రోహింగ్యాలు మయన్మార్‌లో నివసిస్తారు
- పశ్చిమ బెంగాల్ పౌరులందరికీ సరైన గుర్తింపు కార్డులు, గుర్తింపు ఉన్నాయి



## గల్వాన్ ఘర్షణల తర్వాత తొలిసారి.. చైనా పర్యటనకు మోదీ..!

భారత్-చైనా మధ్య స్తంభించిన దౌత్య సంబంధాలను పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు

వచ్చే నెలలో జరిగే ఎస్‌సీఓ సదస్సుకు ప్రధాని హాజరుకానున్నట్లు సమాచారం.

ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు

## రేవంత్ గుట్టు రట్టయ్యింది

- రేవంత్‌లా దొంగలు, లంగలు...
- కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు!
- రేవంత్‌కు దమ్ముంటే.. కూలిందంటున్న మేడిగడ్డ బ్యారేజి మీదనే చర్చ పెడదాం
- “కోవర్టులెవరో, తెలంగాణ కోసం కొట్లాడిందెవరో తేలిపోయింది.
- ఒక్క బొట్టు నీరు అక్రమంగా అప్పజెప్పినా పోరాటం తప్పదు
- తెలంగాణను పీక్కుతింటున్న రాబందుల పని పడతాం”
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి 48వ ఢిల్లీ పర్యటన గుట్టురట్టయ్యిందన్న కేటీఆర్.. ముసుగు వీడింది.. నిజం తేటతెల్లమయ్యిందన్నారు. “నిధులు రాహుల్ గాంధీకి.. నీళ్లు చంద్రబాబుకి.. బనకచర్ల గురించి చర్చే రాలేదని బుకాయిస్తున్నారు. గురుదక్షిణగా గోదావరి జలాలను అప్పజెప్పడానికేనా?. నువ్వు గద్దెనెక్కింది” అంటూ ఎక్స్ వేదికగా రేవంత్‌పై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.“కోవర్టులెవరో, తెలంగాణ కోసం - మిగతా3లో

## పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటు చేస్తాం

- “పెద్దపల్లి జిల్లాలో మహిళా సంఘాల నుంచి 9 బస్సులను ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం
- గతంలో కొందరు పెద్దమనుషుల నుంచే ఆర్టీసీ బస్సులు అద్దెకు తీసుకునేవారు
- విద్యార్థుల యూనిఫాంలు కుట్టే పనులను మహిళా సంఘాలకే అప్పగించాం
- సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే అవకాశం కూడా మహిళలకే ఇచ్చాం
- కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది



పెద్దపల్లి

మహిళలకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. పెద్దపల్లిలో ఏర్పాటుచేసిన ఇందిరాశక్తి సంబరాల సభకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ఎమ్మెల్యే విజయరమణరావుతో కలిసి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... “పెద్దపల్లి జిల్లాలో మహిళా సంఘాల నుంచి 9 బస్సులను ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. గతంలో కొందరు పెద్దమనుషుల నుంచే ఆర్టీసీ బస్సులు అద్దెకు తీసుకునేవారు. విద్యార్థుల యూనిఫాంలు కుట్టే పనులను మహిళా సంఘాలకే అప్పగించాం. సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే అవకాశం కూడా మహిళలకే ఇచ్చాం. - మిగతా3లో

# నక్సల్స్‌కు ఛత్తీస్ ఘడ్ ఓపెన్ ఆఫర్

# సంసార జీవితం ఇస్తామని హామీ



**రాయ్ పూర్ :** నమ్మిన సిద్ధాంతం కోసం.. దోపిడీ లేని సమాజం కోసం.. నక్సల్స్ సంవత్సరాలుగా అజ్ఞాత జీవితాన్ని గడుపుతున్నారు. అడవుల్లో బతుకుతూ.. సభ్య సమాజంలో మార్పుకు కృషి చేస్తున్నారు. దీనికోసం ఎంచుకున్న వారి పోరాటం కొన్ని సందర్భాల్లో సత్ఫలితాలను.. మరి కొన్ని సందర్భాలలో దుష్ఫలితాలను ఇస్తోంది. వీటి గురించి చర్చ పక్కన పెడితే.. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను ఏరిపారేస్తోంది. ఇటీవలి కాలంలో మావోయిస్టు పార్టీకి చెందిన అగ్ర నాయకులను కేంద్ర బలగాలు మట్టు పెడుతున్నాయి. వరుస ఆపరేషన్లతో ఊపిరి ఆడకుండా చేస్తున్నాయి. ఇప్పటికే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు నక్సల్స్ లేని దేశంగా భారత్ ను మార్చుతామని పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగానే చత్తీస్ గడ్ ప్రభుత్వం సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టింది..చత్తీస్ గడ్ ప్రభుత్వం నక్సలైట్లకు సంసార జీవిత యోగాన్ని కల్పించేందుకు ఒక కొత్త పథకానికి రంగం సిద్ధం చేసింది. అయితే సంసారపు జీవితానికి మావోయిస్టులు ఆకర్షితులవుతారా? తిరిగి జనజీవన స్రవంతిలోకి వస్తారా? అనే ప్రశ్నలకు సమాధానాలు లభించాల్సి ఉంది. సంసార జీవితానికి ఆకర్షితులు కాని వారంటూ ఉండరు.. ఎందుకంటే 1990లో తిప్పారపు రాములు అనే నక్సలైట్ వరంగల్ నగరాన్ని తన కంటిచూపుతో శాసించేవాడు. ఎంతోమందిని మట్టుపెట్టాడు. వరంగల్ జాయింట్ కలెక్టర్ ను చూస్తుండగానే కిడ్నాప్ చేశాడు. అయితే ఇతడిని హన్మకొండలోని గుడిమండల్ అనే ప్రాంతంలోని సుధా నగర్ ఏరియాలో పోలీసులు ఎన్కౌంటర్ చేశారు. సుధా నగర్ ఏరియాలో రాములు ఉన్న ఇల్లు ఓ మహిళకు చెందింది. ఆ మహిళతో అతడికి సన్నిహిత సంబంధం ఉంది. అతడికి ఉన్న ఈ వీక్నెస్ ను పోలీసులు గుర్తించి.. ఆమె ఇంటికి వచ్చేది కనిపెట్టి.. చివరికి లేపేశారు. 1996లో ఉమ్మడి ఆదిలాబాద్ లో నస్పూర్ ఏరియాలో ఒక పెద్ద ఎన్కౌంటర్ జరిగింది. నాటి పీపుల్స్ వార్ గ్రూపుకు అనుబంధంగా ఉండే సింగరేణి కార్మిక సమాఖ్య అగ్ర నాయకుడు రమాకాంత్ అలియాస్ మాదిరెడ్డి సమ్మిరెడ్డి పోలీసులతో ఏకంగా 36 గంటల పాటు పోరాడాడు. నాడు అతడి చేతిలో సిఐ చక్రపాణి, ఇంకా చాలామంది కానిస్టేబుళ్లు చనిపోయారు.. రమాకాంత్ అత్యంత తెలివిగా తప్పించుకోవడంతో.. ఒకానొక దశలో పోలీసులు ఏమీ చేయలేక చేతులెత్తేశారు. చివరికి రమాకాంత్ ఒక మహిళతో ఉన్నాడని తెలుసుకున్నారు. అతడు ఆమెతో ఉన్న ఇంటి పై కప్పుకు రంధ్రం చేసి.. అందులో నుంచి పెట్రోల్ పోశారు. నిప్పు అంటించి అంతం చేశారు. ఈ ఉదాహరణలు సంసార జీవితానికి దూరంగా ఉన్న అగ్రనేతల వీక్నెస్ పాయింట్లను బయటి ప్రపంచానికి తెలిసేలా చేశాయి. ఇప్పుడు మావోయిస్టులకు చత్తీస్ గడ్ ప్రభుత్వం ఓపెన్ ఆఫర్ ఇవ్వడంతో ఏం చేస్తారనేది చూడాల్సి ఉంది. మరోవైపు ఇటీవల కాలంలో ఆ రాష్ట్రంలో దొరికిపోతున్న మావోయిస్టులు పోలీసులు నిర్వహించిన ప్రెస్ మీట్ లలో సంచలన విషయాలు చెబుతున్నారు.. దళంలో ఆడవాళ్లకు రక్షణ లేకుండా పోతుందని.. అత్యాచారాలు నిరాటంకంగా జరుగుతున్నాయని మహిళా నేతలు చెబుతున్నారు. ఈ ప్రచారాన్ని మావోయిస్టు నేతలు ఖండిస్తున్నారు.. ఈ ప్రచారం ఎలా ఉన్నప్పటికీ.. సంసార జీవితాన్ని కోరుకొని మనిషి ఉండడు. సంసార జీవితానికి ఆకర్షితుడు కాని వ్యక్తి ఉండడు.. అలాంటప్పుడు చత్తీస్ గడ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సత్ఫలితాలను ఇస్తుందని చెబుతున్నారు. ఇక ప్రస్తుతం చత్తీస్ గడ్ రాష్ట్ర విషయానికి వస్తే బస్తర్ జిల్లాలోని కాంకేర్ ప్రాంతంలో 2010లో దాదాపు ఆరడజను మంది నక్సలైట్లు వివాహానికంటే ముందు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకున్నారు. ఈ విషయాన్ని అక్కడ పోలీసులు గుర్తించారు. బస్తర్ పోలీసుల పరిశీలనలో 26 కేసులు వెలుగులోకి వచ్చాయి. అయితే ఇందులో 12 మందికి వైద్యుల పర్యవేక్షణలో తిరిగి సంసార జీవితాన్ని ప్రసాదించారు. మిగతా వారికి కూడా ఆ యోగాన్ని కల్పించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది మాత్రమే కాకుండా లొంగిపోయే మావోయిస్టులకు గృహాలు.. వివాహాలు.. ఐవీఎఫ్ విధానంలో తల్లిదండ్రులయ్యే అవకాశాన్ని కల్పిస్తామని చత్తీస్ గడ్ హోం శాఖ మంత్రి విజయవర్మ ఇప్పటికే చెప్పడం గమనార్హం.

# నిమిష ప్రియ కేసులో ఎన్నెన్నో మలుపులు



**న్యూఢిల్లీ :** సినిమాలలో ఏవైనా నేరాలకు పాల్పడిన వారికి ఉరి శిక్షలు విధిస్తుంటారు.. ఒకవేళ చేయని నేరానికి కథానాయకుడు లేదా కథా నాయక పాల్పడితే చివరి క్షణం వరకు కథను నెట్టుకొస్తుంటారు. వారికి ఉరిశిక్ష అమలు చేసే క్రమంలో అప్పటికప్పుడు కీలక నిర్ణయం వెలువడుతుంది. చివరికి ఉరి శిక్ష రద్దు అవుతుంది..యెమెన్ దేశంలో ఉరిశిక్ష కరారైన నిమిషప్రియ విషయంలో కూడా ఇలాంటిదే ఏదైనా అద్భుతం జరుగుతుందని అందరూ అనుకున్నారు. కానీ అలాంటిదేమీ చోటు చేసుకోలేదుకేరళ రాష్ట్రానికి చెందిన నిమిషప్రియ ఇక్కడ నర్సింగ్ కోర్స్ చదువుకుంది. ఆ తర్వాత ఉన్నత ఉద్యోగం నిమిత్తం యెమెన్ దేశానికి వెళ్లిపోయింది. అక్కడ ఓ ఆసుపత్రిలో పనిచేస్తోంది. అంతా బాగుంటుందనుకుంటున్న తరుణంలో ఒక్కసారిగా ఆమె ఓ వ్యక్తి మరణానికి కారణం కావలసి వచ్చింది. ఆమె కావాలని చేసిందా? పొరపాటున జరిగిందా? అనే విషయాలను పక్కన పెడితే అక్కడ పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. ఆమె ఆ నేరం చేసిందని పోలీసులు నిరూపించడంలో విజయవంతమయ్యారు. న్యాయ స్థానానికి కూడా కావలసింది సాక్ష్యాలు మాత్రమే కాబట్టి ఆమె ఒక వ్యక్తి మరణానికి కారణమైందని భావిస్తూ.. అక్కడి చట్టాల ప్రకారం మరణ దండన విధించింది.. దీంతో నిమిష ప్రియ రోజులు లెక్క పెట్టాల్సి వచ్చింది.నిమిష ప్రియను కాపాడేందుకు అనేక వ్యవస్థలు పనిచేయడం మొదలుపెట్టాయి. కేంద్ర ప్రభుత్వం యెమెన్ ప్రభుత్వ పెద్దలతో సంప్రదింపులు జరిపింది. అయినప్పటికీ అవి విజయవంతం కాలేదు. నిమిష ప్రియాను కాపాడేందుకు ఒక యాక్షన్ కౌన్సిల్ కూడా ఏర్పాటు అయింది. దానికి శామ్యూల్ జెరోన్ నాయకత్వం వహిస్తున్నాడు.. అతడు కూడా అనేక దఫాలుగా యెమెన్ ప్రభుత్వంతో చర్చలు జరిపాడు.. చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడాడు. జరిగిన ఘటన బాధాకరమని.. తనవంతుగా పరిహారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని.. క్షమాభిక్ష ప్రసాదిస్తే మిలియన్ డాలర్ల పరిహారాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామంటూ అతడు తన సంసిద్ధతను వ్యక్తం చేశాడు. అయితే శామ్యూల్ చేసిన ప్రతిపాదనను చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులు ఆమోదించారా? లేదా? అనేది తెలియ రాలేదు.. దీంతో నిమిషప్రియకు ఉరి తప్పదు అనే వార్తలు రావడం మొదలైంది.న్యాయస్థానం వెలువరించిన తీర్పు ప్రకారం నిమిష ప్రియకు బుధవారం ఉరి శిక్ష అమలు చేయాలి. కానీ ఉరి శిక్షను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు యెమెన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేంద్ర విదేశాంగ శాఖ జరుపుతున్న చర్చల వల్ల ఉరిశిక్ష వాయిదా పడిందని తెలుస్తోంది.. సోమవారం నిమిషప్రియ ఉరిశిక్ష పై సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేయగా.. ఆ పిటిషన్ ను విచారించిన సుప్రీంకోర్టు.. కేంద్ర ప్రభుత్వాన్ని వివరణ అడిగింది.."ఇప్పటికే చేయాల్సింది మొత్తం చేసేసాం. నిమిష ప్రియ విషయంలో అనేక దఫాలుగా చర్చలు జరిగినప్పటికీ ముందడుగు పడలేదు. అక్కడ షరియా చట్టాలు అమలవుతుంటాయని" కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. అయితే అలా చెప్పిన ఒక్కరోజులోనే కేంద్ర విదేశాంగ శాఖ యెమెన్ ప్రభుత్వంతో నిరంతరం చర్చలు జరపడం వల్ల నిమిషప్రియ ఉరిశిక్ష వాయిదా పడింది.. అయితే ఈ ఉరిశిక్ష వాయిదా పడుతుందా.. లేకుంటే పూర్తిగా రద్దు అవుతుందా అనేది మరికొద్ది రోజుల్లో తేలుతుంది.

## గల్వాన్ ఘర్షణల తర్వాత తొలిసారి..

# చైనా పర్యటనకు మోదీ..!


**దిల్లీ:** లద్దాఖ్ సరిహద్దుల్లో సైనికుల మధ్య ఘర్షణతో భారత్-చైనా మధ్య స్తంభించిన దౌత్య సంబంధాలను పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ తరుణంలో ఓ కీలక పరిణామం చోటుచేసుకోనుంది. మరికొన్ని రోజుల్లో భారత ప్రధాని నరేంద్రమోదీ చైనా పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. వచ్చే నెలలో జరిగే ఎస్‌సీఓ సదస్సుకు ప్రధాని హాజరుకానున్నట్లు సమాచారం. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఆగస్టు 31-సెప్టెంబరు 1 తేదీల్లో తియాంజిన్ వేదికగా షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈ భేటీలో మోదీతో పాటు రష్యా అధినేత పుతిన్, ఇతర దేశాధినేతలు పాల్గోనున్నట్లు సమాచారం. బీజింగ్ పర్యటనలో భాగంగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దేశాధినేతలిద్దరూ గతేడాది అక్టోబరులో రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా ముఖాముఖీగా సమావేశమైన సంగతి తెలిసిందే.



### భద్రత సవాళ్లకు దీటుగా ఎస్‌సీవో

2020 తర్వాత నుంచి మోదీ చైనాకు వెళ్లడం మళ్లీ ఇప్పుడే కానుంది. తొలిసారిగా 2015లో బీజింగ్‌కు వెళ్లిన భారత ప్రధాని.. ఇప్పటివరకు ఐదుసార్లు ఆ దేశంలో పర్యటించారు. అయితే, ఐదేళ్ల క్రితం తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో ఇరుదేశాల మధ్య సైనికుల ఘర్షణతో సంబంధాలు దెబ్బతిన్నాయి. వీటిని పునరుద్ధరించేందుకు ఇప్పుడు చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఇటీవల భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చైనాలో పర్యటించి జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో ఇటీవలి పరిణామాల గురించి వీరివురూ చర్చించారు. అంతకుముందు ఎస్‌సీవో సభ్యదేశాల విదేశాంగ మంత్రుల సదస్సులో జైశంకర్ ప్రసంగిస్తూ.. ఉగ్రవాద సవాళ్లను ఎదుర్కొనే విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదని గట్టిగా చెప్పారు. జమ్మూకశ్మీర్‌ను పర్యాటకంగా దెబ్బతీసి, మతపరమైన విభజన తెచ్చేందుకే పహల్గాంలో ఉగ్రవాదులు దాడి చేశారని.. పాక్, చైనా మంత్రుల సమక్షంలోనే తెలిపారు. సభ్యదేశాల ప్రాదేశిక సార్వభౌమత్వాన్ని అందరూ గౌరవించాల్సిందేనన్నారు.

### ఈ నెల 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు



ఈ నెల 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో ప్రభుత్వం ఎనిమిది కొత్త బిల్లులను పార్లమెంట్‌కు సమర్పించనున్నది. ఇందులో మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనకు సంబంధించిన బిల్లు సైతం ఉన్నది. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించాలని ప్రభుత్వం పరిశీలిస్తోంది. ప్రస్తుతం ఈ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను తొలగించే ఉద్దేశం కేంద్రానికి లేదని తెలుస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి పాలన కోసం ప్రభుత్వం ప్రతి ఆరునెలలకోసారి పార్లమెంట్ ఆమోదం పొందాల్సి ఉంటుంది. ప్రస్తుతం రాష్ట్రపతి పాలన గడువు ఆగస్టు 13తో ముగియనున్నది. అలాగే పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వ మణిపూర్ వస్తువులు, సేవల పన్ను (సవరణ) బిల్లు 2025, పబ్లిక్ ట్రస్ట్ (నిబంధనల సవరణ) బిల్లు 2025, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (సవరణ) బిల్లు 2025, పన్ను చట్టాలు (సవరణ) బిల్లు 2025, జియో-హెరిటేజ్ సైట్స్ అండ్ జియో-రిమైన్లు (సంరక్షణ-నిర్వహణ) బిల్లు 2025, గనులు-క్వారీలు (అభివృద్ధి-నియంత్రణ) సవరణ బిల్లు 2025, జాతీయ క్రీడా పరిపాలన బిల్లు 2025, జాతీయ డోపింగ్ నిరోధక (సవరణ) బిల్లు 2025లను కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టి ఆమోదం పొందాలని చూస్తున్నది. దాంతో పాటు గోవా రాష్ట్ర శాసనసభ నియోజకవర్గాల్లో షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్య పునర్వ్యవస్థీకరణ బిల్లు 2024, మర్చంట్ షిప్పింగ్ బిల్లు 2024, ఇండియన్ పోర్ట్స్ బిల్లు 2025, ఆదాయపు పన్ను బిల్లు 2025 కూడా లోక్‌సభలో ఆమోదం పొందే అవకాశాలున్నాయి. ఏప్రిల్ నెలలో ముగిసిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఉభయ సభల్లో కేంద్రం 16 బిల్లులను ఆమోదించాయి. బడ్జెట్ సమావేశాల్లో గందరగోళం నెలకొన్న విషయం తెలిసిందే, కానీ, జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) నివేదిక సమర్పించిన తర్వాత.. వక్ఫ్ (సవరణ) బిల్లు 2025 ఆమోదం పొందింది.

### బెంగాలీల పట్ల బీజేపీ వైఖరికి సిగ్గుపడుతున్నా



**కోల్‌కతా:** బెంగాలీల పట్ల బీజేపీ వైఖరికి తాను సిగ్గుపడుతున్నానని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బెంగాలీ మాట్లాడే ప్రజలపై జరుగుతున్న వేధింపులకు వ్యతిరేకంగా బుధవారం కోల్‌కతాలో భారీ నిరసన ర్యాలీ జరిగింది. సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలో జరిగిన నిరసన ర్యాలీలో టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ, ఆ పార్టీ సీనియర్ నేతలతోపాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా, ఈ సందర్భంగా మమతా బెనర్జీ ప్రసంగించారు. బెంగాలీ మాట్లాడే వారందరినీ బంగ్లాదేశీ రోహింగ్యాలు అని బీజేపీ పిలుస్తున్నదని విమర్శించారు. రోహింగ్యాలు మయన్మార్‌లో నివసిస్తారని తెలిపారు. పశ్చిమ బెంగాల్ పౌరులందరికీ సరైన గుర్తింపు కార్డులు, గుర్తింపు ఉన్నాయని అన్నారు. 'బెంగాల్ బయటకు వెళ్లిన కార్మికులు స్వయంగా వెళ్లలేదు. వారికి నైపుణ్యాలు ఉన్నందున వారిని నియమించారు. బెంగాలీ మాట్లాడే వారిని అరెస్టు చేసి జైలులో పెడుతున్నారు. ఎందుకు? పశ్చిమ బెంగాల్ భారతదేశంలో భాగం కాదా?' అని ప్రశ్నించారు. బెంగాలీల పట్ల బీజేపీ వైఖరికి తాను సిగ్గుపడుతున్నానని అన్నారు. మరోవైపు ఆ రాష్ట్రంలోని జిల్లాల్లో కూడా టీఎంసీ ఆధ్వర్యంలో ఇలాంటి నిరసన కార్యక్రమాలు జరిగాయి. ప్రధాని మోదీ పశ్చిమ బెంగాల్ పర్యటనకు ఒక రోజు ముందు ఈ నిరసనలు జరుగడం ప్రాధాన్యత సంతరించుకున్నది. బెంగాల్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగనుండటంతో రాజకీయాలు వేడెక్కుతున్నాయి.

### కోట్లలో మరణాలు..

### యాక్టివ్‌లోనే ఆధార్ కార్డులు

**వాటిలో కేవలం 10 శాతం కార్డులను మాత్రమే డీయాక్టివేట్ చేస్తున్నట్టు వెల్లడి**




**ఢిల్లీ:** మన దేశంలో ఆధార్ కార్డుల విషయమై భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ సంచలన వ్యాఖ్యలు చేసింది. దేశంలో కోట్ల మంది చనిపోయినప్పటికీ వారి ఆధార్ కార్డులు యాక్టివ్‌గానే ఉన్నాయని ఉడాయ్ తెలిపింది. వాటిలో కేవలం 10 శాతం కార్డులను మాత్రమే డీయాక్టివేట్ చేస్తున్నట్టు వెల్లడించింది. దీని వల్ల ఆధార్ నంబర్లు దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆధార్ కార్డుల విషయమై.. జాతీయ మీడియా 'ఇండియా టుడే' దాఖలు చేసిన సమాచార హక్కు దరఖాస్తు నేపథ్యంలో ఉడాయ్ సమాధానం ఇచ్చింది. ఈ క్రమంలో కీలక విషయాలను బయటపెట్టింది. ఈ సందర్భంగా ఉడాయ్.. దేశంలో గత 14 సంవత్సరాల్లో సుమారు 11.7 కోటి మంది మరణించినప్పటికీ కేవలం 1.15 కోట్ల ఆధార్ నంబర్లను మాత్రమే డీయాక్టివేట్ చేసిందని తెలిపింది. ఇది దేశ మరణాల రేటుతో పోలిస్తే చాలా తక్కువగా ఉంది. అయితే, సిటిజన్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (సీఆర్ఎస్) డేటా ప్రకారం.. 2007 నుంచి 2019 వరకు సంవత్సరానికి సగటున 83.5 లక్షల మరణాలు చోటుచేసుకుంటున్నాయి. అయినప్పటికీ 10 శాతం కార్డులను మాత్రమే డీయాక్టివేట్ చేస్తున్నారు. ఈ ప్రక్రియ మరణ ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యులు ఇచ్చే సమాచారం ఆధారంగా జరుగుతుందని ఉడాయ్ వెల్లడించింది. ఇదే సమయంలో గత ఐదు సంవత్సరాల్లో సంవత్సరం వారీగా ఎన్ని ఆధార్ నంబర్లు మరణాల ఆధారంగా డీయాక్టివేట్ చేయబడ్డాయని ఆర్టీఐ ద్వారా అడిగినప్పుడు.. అటువంటి సమాచారం తమ వద్ద లేదు అని యూఐడీఏఐ సమాధానమిచ్చింది. డిసెంబర్ 31, 2024 నాటికి మరణాల ఆధారంగా మొత్తం 1.15 కోట్ల ఆధార్ నంబర్లు డీయాక్టివేట్ చేయబడ్డాయని మాత్రమే యూఐడీఏఐ తెలిపింది. ఈ అసమానత ఆధార్ వ్యవస్థలో మరణాల రిజిస్ట్రేషన్, డీయాక్టివేషన్ ప్రక్రియలో లోపాలను ఎత్తిచూపుతున్నదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అలాగే, ఆధార్ నంబర్లు దుర్వినియోగం అ?య్యే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు షురూ!

**హైదరాబాద్ :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం పంచాయతీ రాజ్ శాఖ సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పరిషత్ టెరిటోరియల్ కాన్స్టిట్యూన్సీలు, మండల పరిషత్ టెరిటోరియల్ కాన్స్టిట్యూన్సీల, పంచాయతీ స్థానాల సంఖ్యను ఖరారు చేసింది. మొత్తం 566 జడ్పీటీసీ, మండల ప్రజా పరిషత్ స్థానాలు, అలాగే 5,773 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

**పంచాయతీల సంఖ్య..**

ఇదే సమయంలో రాష్టంలో గ్రామ పంచాయతీల సంఖ్య 12,778 ఉండగా, వార్డుల సంఖ్య 1,12,000గా ఉంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు ఒక్కసారి మాత్రమే, 2019లో పంచాయతీ ఎన్నికలు జరిగాయి. అప్పటి ఎన్నికల్లో ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు 570 ఉండగా, ఎంపీటీసీ స్థానాలు 5,817, గ్రామ పంచాయతీలు 12,848గా ఉన్నాయి. ఈ నిర్ణయం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమం చేసిందని చెప్పవచ్చు.




**గతంలో..**

రాష్టంలో స్థానిక సంస్థల ఎన్నికలు గతంలో జనవరి 30, 2024న ముగిసిన 12,845 గ్రామ పంచాయతీలు, 5,817 ఎంపీటీసీలు, 538 జడ్పీటీసీల గడువు తర్వాత నిర్వహించబడలేదు. ఈ స్థానాలు ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఉన్నాయి. అయితే, ఈసారి జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల సంఖ్య 539 నుంచి 566కి పెరిగింది. ఇది 31 జిల్లా పరిషత్‌లలో నిర్వహించబడుతుంది. ఎంపీటీసీ స్థానాల సంఖ్య కూడా 5,817 నుంచి 5,773కి కొద్దిగా తగ్గింది.

**ఈసారి బీసీలకు..**

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్‌ను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రాష్ట్ర జనాభాలో 56% ఉన్న బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడానికి తీసుకున్న చర్యగా చెప్పవచ్చు. ఈ రిజర్వేషన్ విధానం కింద గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మండల యూనిట్లుగా, ఎంపీపీలు, జడ్పీటీసీలు జిల్లా యూనిట్లుగా, జడ్పీ చైర్పర్సన్‌లు రాష్ట్ర యూనిట్‌గా పరిగణించబడతాయి.

**ఆర్డినెన్స్ జారీ..**

ప్రభుత్వం ఈ రిజర్వేషన్‌ను అమలు చేయడానికి ఒక ఆర్డినెన్స్ జారీ చేయనుంది. దీనిని రాష్ట్ర గవర్నర్‌కు పంపించారు. ఈ ఆర్డినెన్స్ చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం హైకోర్టు, సుప్రీంకోర్టులో కేవియట్‌లను దాఖలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది.

ఈ ఎన్నికలు రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు కీలక పోటీగా ఉంటాయి. ఈ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ పార్టీ గ్రామీణ స్థాయిలో తమ పట్టును బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఎన్నికలను ఆగస్టులో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు, సెప్టెంబరులో గ్రామ పంచాయతీలకు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

# గ్రేటర్‌లో మూడు నియోజకవర్గాల్లో ఎన్నికలు

**హైదరాబాద్ :** లంగాణ రాజకీయం ఫుల్ హీట్ మీదుంది. నువ్వానేనా..తగ్గేదేలే అంటూ అధికార కాంగ్రెస్, అపోజిషన్ బీఆర్ఎస్ సవాళ్లు, ప్రతిసవాళ్లు..విమర్శలతో పొలిటికల్ వార్‌ను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్తున్నాయి. ఇదే టైమ్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు పార్టీలు రెడీ అవుతున్నాయి. మాగంటి గోపినాథ్ సతీమణి సునీతను బరిలోకి దింపాలని గులాబీ పార్టీ ఆల్రెడీ డిసైడ్ అయిందంటున్నారు.ఇప్పటికే గ్రౌండ్‌లో పరిస్థితులను అంచనా వేయడానికి సర్వే కూడా చేయించినట్లు తెలుస్తోంది. అయితే జూబ్లీహిల్స్‌తో పాటు గ్రేటర్‌లో మరో రెండు బైపోల్స్ రాబోతున్నాయన్న టాక్ ఊపందుకుంది. ఖైరతాబాద్ అసెంబ్లీ సీటుకు కూడా ఉప ఎన్నిక రావొచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్‌లో గెలిచి..కాంగ్రెస్‌లో చేరి..హస్తం పార్టీ సింబల్ మీద ఎంపీగా కంటెస్ట్ చేసిన దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడటం ఖాయమన్న చర్చ జరుగుతోంది. ఈ నెల 18 తర్వాత ఎప్పుడైనా కోర్టు తీర్పు రావొచ్చంటున్నారు.ఈ నేపథ్యంలోనే అనర్హత వేటు పడే కంటే ముందే రాజీనామా చేయాలనే ఆలోచనలో దానం ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే మంత్రి పదవి ఇస్తానంటే..జూబ్లీహిల్స్‌లో పార్టీని గెలిపిస్తా..తాను రిజైన్ చేసి ఖైరతాబాద్‌లో మళ్లీ గెలుస్తానని దానం కండీషన్ పెడుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే వారం రోజుల్లోపే దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారని అంటున్నారు. నెలాఖరులో జరిగే మంత్రివర్గ విస్తరణలో ఆయనకు చోటు దక్కడం పక్కా అని..మినిస్టర్ హోదాలోనే ఆయన ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేస్తారని కూడా గాంధీభవన్ వర్గాల ఇన్ సైడ్ టాక్.దానం రిజైన్ చేస్తే గ్రేటర్‌లో రెండు బైపోల్స్ పక్కా. అదీ కూడా పక్క పక్క నియోజకవర్గాల్లోనే ఎన్నికలు జరగనున్నాయి. ఇదే క్రమంలో ఎమ్మెల్యే రాజాసింగ్ ఎపిసోడ్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్..బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ సందర్భంగా రాజీనామా చేయడం దుమారం లేపింది. ఇప్పుడు ఆయన రిసిగ్నేషన్‌ను పార్టీ హైకమాండ్ ఆమోదించడంతో రాజాసింగ్ ఎమ్మెల్యే పదవికి కూడా రిజైన్ చేస్తారన్న టాక్ వినిపిస్తోంది. బీజేపీ నేతలు కూడా రాజాసింగ్ రాజీనామా చేయాలన్న డిమాండ్లు తెస్తున్నారు.అవసరమైతే అనర్హత వేటు కోసం స్పీకర్‌కు కంప్లైంట్ చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. రాజాసింగ్



కూడా ఎమ్మెల్యే పదవికి రిజైన్ చేయాలని భావిస్తున్నారట. అదే జరిగితే గ్రేటర్ హైదరాబాద్‌లో మూడు బైపోల్స్ రావడం పక్కా. అటు దానం..ఇటు రాజాసింగ్ జూబ్లీహిల్స్ బైపోల్ నోటిఫికేషన్ వచ్చే కంటే ముందే రిజైన్ చేస్తే..మూడు బైపోల్స్‌కు ఒకేసారి నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. అటు దానం..ఇటు రాజాసింగ్ డెసిషన్ తీసుకుంటే మాత్రం.. భాగ్యనగరం వేదికగా మినీ దంగల్ పక్కా.ఇదే జరిగితే పార్టీల వ్యూహాలు, ప్రతివ్యూహాలు ఎలా ఉండబోతున్నాయనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది. అంతేకాదు ఒకేసారి మూడు బైపోల్స్ అంటే చిన్న విషయం కాదు. అన్నీ పార్టీలకు ప్రెస్టేజ్‌కా సవాల్. ఇందులో బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాలు రెండు..బీజేపీది ఒకటి. ఇప్పటికే గ్రేటర్‌లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బైపోల్‌లో గెలిచిన కాంగ్రెస్..మూడు సీట్లకు ఉప ఎన్నికలు వస్తే మాత్రం ప్రతిష్టాత్మకంగా తీసుకునే అవకాశం ఉందిఇక రాజాసింగ్ విషయానికొస్తే బీజేపీ అధిష్టానం తన రాజీనామాను ఆమోదిస్తుందని ఆయన ఊహించలేదట. తన వెర్షన్ విని..అంతా సెట్‌రైట్ చేస్తారని భావించారట. అయితే రాజీనామా ఆమోదంతో..రాజాసింగ్ మహారాష్ట్ర రాజకీయాల్లోకి వెళ్లడం పక్కా అన్న టాక్ వినిపిస్తోంది. మహారాష్ట్రలోని ఉద్ధవ్ శివసేనలో చేరి..ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా ఉంటూ..అక్కడ..ఇక్కడ పాలిటిక్స్ చేయాలనేది రాజాసింగ్ వ్యూహమట.లేకపోతే మహారాష్ట్రలోనే యాక్టీవ్ పాలిటిక్స్‌లో ఉండాలనేది రాజాసింగ్ ఆలోచన అని కూడా చెప్తున్నారు. ఈ క్రమంలో గోషామహల్ నుంచి మళ్లీ పోటీ చేసి గెలవాలనే కసితో రాజాసింగ్ ఉన్నా..బీజేపీ ఆయనపై అనర్హత ఫిర్యాదు చేసినా..బైపోల్ రావడం ఖాయం. అదే జరిగితే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలకు ముందే..రాష్ట్ర రాజధానిలో మూడు అసెంబ్లీ సీట్ల ఎన్నికల సమరం పొలిటికల్ హీట్‌ను పెంచనుంది. దానం ఇచ్చిన ఆఫర్‌పై కాంగ్రెస్ ఎలా స్పందిస్తుంది..? ఎమ్మెల్యే పదవికి రాజీనామాపై రాజాసింగ్ ఆలోచనేంటి.? అనేది చూడాలి మరి

# రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్న కమలం

**రంగారెడ్డి :** స్థానిక సంస్థల ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ సమాయత్తం అవుతోంది. ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు దక్కించుకోవడమే లక్ష్యంగా నాయకులను, శ్రేణులను సంసిద్ధులను చేయడానికి రంగం సిద్ధం చేసిం ది. ఈమేరకు మంగళవారం మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి అవుషాపూర్‌లో రాష్ట్ర పదాధికారులతో ప్రత్యేక వర్క్ షాపు నిర్వహించింది.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పార్టీ జాతీయ కార్యదర్శి సునీల్ బన్సల్ ముఖ్య అతిథిగా వచ్చారు. వర్క్‌షాపునకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి అభయ్‌పాటిల్, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల కార్యాచరణ తేదీల వారీగా ప్రకటించారు.ఈనెల 18 నుంచి ఆగస్టు 20వరకు వరుసగా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి నామినేషన్లు వేసిన తర్వాత తదుపరి కార్యక్రమాలకు రూపకల్పన చేయనున్నారు. అంతకుముందు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీజేపీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ మాదిరిగానే, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా



అదే అవినీతి, ప్రజావ్యతిరేక పాలనను కొనసాగిస్తోందని విమర్శించారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా తాను నల్లగొండ, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లో మొట్టమొదటి పర్యటన చేశానని, ఈపర్యటనలో వివిధ వర్గాల ప్రజలను కలిసి నట్లు తెలిపారు. గ్రామాల్లో బీజేపీ బలం పెరుగుతోందని, ప్రజలు బీజేపీ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు.గతంలో భారతీయ జనతా పార్టీకి ఒక్క ఎమ్మెల్యే, నలుగురు ఎంపీలు మాత్రమే ఉండగా, ఇప్పుడు ఏడుగురు ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎంపీలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారని, ప్రతీ ఎన్నికలో బీజేపీ ఓటుశాతం, ప్రాతినిధ్యం పెరుగుతోందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలిచేలా విజయసంకల్పంతో ముందుకు సాగాలని, అందుకుకార్యకర్తలు, నాయకులు ముందుకు రావాలని, అందరం కలిసిమెలిసి ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు అందులో 10 శాతం మతపరమైన రిజర్వేషన్లను కలుపాలని చూస్తోందని ఇది బీసీలకు వ్యతిరేకమైన చర్య ఉన్నారు. మతపరమైన కారణాల వల్లే ఆనాడు భారతదేశ విభజన జరిగిందన్న విషయాన్ని గుర్తుచేశారు.విద్యా, ఉద్యోగాల్లో మతపరమైన 4 శాతం రిజర్వేషన్లను బీజేపీ గతంలోనే వ్యతిరేకించిందని, కానీ కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయం కోసం ఇప్పుడు రాజకీయాల్లోనూ అదే విధానాన్ని కొనసాగిస్తోందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని, ప్రజల కోసం పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిచేలా ఇప్పటినుంచే కృషి చేయాలన్నారు.

## బనకచర్లపై చర్చ జరగలేదు

-మొదటిపేజీ తరువాయి

ప్రయత్నం చేస్తున్నాం. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో కేంద్ర ప్రభుత్వం కేవలం నిర్వాహక పాత్రే పోషించింది. కేంద్రం ఎవరివైపూ మాట్లాడలేదు. భేటీలో తీసుకున్న నిర్ణయాలన్నీ తెలంగాణ విజయమే. అనుమానించుకుంటూ పోతే ముందుకు సాగలేం. సమస్యలను పరిష్కరించుకునేందుకే ఉన్నాం.. గొడవలు పెట్టుకునేందుకు కాదు. ఇరు రాష్ట్రాలు గొడవలు పెట్టుకోవాలని కొందరు చూస్తున్నారు. వివాదాలు లేకుండా సమస్యలను పరిష్కరించుకోవడమే మా అజెండా"అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

**టెలీమెట్రీల ఏర్పాటుకు ఏపీ అంగీకారం: మంత్రి ఉత్తమ్**

అంతకుముందు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్ని రిజర్వాయర్లు, కెనాల్స్ వద్ద యుద్ధప్రాతిపదికన టెలీమెట్రీలు ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. "కృష్ణా నదీజలాల వాడకం లెక్కలపై అనుమానాలున్నాయి. టెలీమెట్రీలు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాం. కేంద్రం నిధులు ఇవ్వకపోయినా రాష్ట్రమే నిధులు కేటాయిస్తుందని చెప్పాం. వీటి ఏర్పాటుపై గత ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించింది. ఈ భేటీ సందర్భంగా టెలీమెట్రీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నాం"అని తెలిపారు.

**జలశక్తి సమావేశంలో కేంద్రం కీలక నిర్ణయాలు**

జలశక్తి సమావేశంలో కేంద్రం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. గోదావరి,కృష్ణా జలాలపై వివాదాలపై పరిష్కరించేలా కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. కేంద్రం ఆధ్వర్యంలో జలవివాదాల పరిష్కార కమిటీని కేంద్రం నియమిస్తుంది. ఈ నెల 21లోగా కమిటీ ఏర్పాటు కానుంది. హైదరాబాద్‌లోని గోదావరి నది బోర్డు,అమరావతిలోనే కృష్ణానది బోర్డు ఉండేలా నిర్ణయం తీసుకుంది. దీంతోపాటు రిజర్వయార్ల ఫ్లో నీటి లెక్కలను గుర్తించేలా టెలిమెట్రీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకు వచ్చేలా కేంద్రం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ సమావేశంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. 'ఇది కేవలం ఇన్ ఫార్మల్ మీటింగ్ మాత్రమే. నాలుగు అంశాలపై పరిష్కారం దొరికింది. కేసీఆర్ ఇన్నాళ్లు వీటికి పరిష్కారం కనుక్కోలేదు. ఈ సమావేశంలో మేము విజయం సాధించాం. అన్ని ప్రాజెక్టులలో టెలిమెట్రి యంత్రాలు పెట్టేందుకు ఏపీ అంగీకరించడం మా విజయం. చర్చల ద్వారా సమస్యలు పరిష్కారం చేసుకుంటాం..పోరాటం చేయాల్సిన అవసరం లేదు. కృష్ణా, గోదావరిపై ప్రాజెక్టుల అపరిష్కృతంగా ఉన్న అన్ని అంశాలపై ఇంజనీర్ల కమిటీ ముందడుగు చూపిస్తుంది. వారం రోజుల్లో కమిటీ ఏర్పాటు అవుతుందని తెలిపారు.

## రేవంత్ గుట్టు రట్టయ్యింది

-మొదటిపేజీ తరువాయి

కొట్లాడిందెవరో తేలిపోయింది. ఒక్క బొట్టు నీరు అక్రమంగా అప్పజెప్పినా పోరాటం తప్పదు. తెలంగాణను పీక్కుతింటున్న రాబందుల పని పడతాం" అంటూ కేటీఆర్ హెచ్చరించారు. నీ గురువుపై విశ్వాసం చూపించడానికి తెలంగాణ విధ్వంసం కావలసిందేనా?. ఇంకెందుకు రెండు రాష్ట్రాలు, ఇద్దరు ముఖ్యమంత్రులు?. నిన్ను ఎన్నుకున్న పాపానికి చెరిపేయి సరిహద్దులు! తెలంగాణా మీద నీ అక్కసు చల్లారుతుందేమో!" అంటూ కేటీఆర్ పోస్ట్ చేశారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రతిపక్ష, అధికార పార్టీల నడుమ సవాళ్ల పర్వం కొనసాగుతోంది. మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు తెలంగాణ భవన్‌లో జరిగిన దళిత బంధు సాధనసమితి సమావేశంలో రేవంత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌కు దమ్మంటే.. కూలిందంటున్న మేడిగడ్డ బ్యారేజి మీదనే చర్చ పెడదాం అని.. చర్చకు.. రా అని సవాలు విసిరి చర్చకు వెళితే రేవంత్ రెడ్డి పారిపోయిండని చురకలు అంటించారు. చర్చకు వస్తవా అని పిలిచి పారిపోయిన పిరికి సన్నాసి రేవంత్ రెడ్డి అని సెటైర్లు వేశారు.

తెలివిలేక కాళేశ్వరాన్ని కూలేశ్వరం...

మరొకసారి నాగార్జునసాగర్ కట్టపైన చర్చకు వస్తావా అని సవాల్ విసిరిండని.. రేవంత్ రెడ్డికి తెలివిలేక కాళేశ్వరాన్ని కులేశ్వరం అంటున్నారని ఫైరయ్యారు. నాగార్జునసాగర్ కట్టమీద కాదు.. కానీ మేడిగడ్డ బ్యారేజ్ మీద చర్చకు రావాలని సవాలు విసిరారు. తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గం చివరి మడి వరకు నిలిచిన నాయకుడు కేసీఆర్ అన్న సంగతి రేవంత్‌కు తెలుసునని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని కేటీఆర్ ఫైరయ్యారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే.. 'ఏం చేస్తారో చేసుకోండి నన్ను కోసుకు తింటారా' అంటూ సీఎం రంకెలు వేస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఏం పీక్కుంటారో పీక్కోండని సీఎం పదేపదే అంటున్నారని.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఏం పీక్కుంటారో చూపిస్తారని కేటీఆర్ చురకలంటించారు.

మాకు ఇష్టం లేదు...

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసినప్పుడు రేవంత్ రెడ్డి లాంటి దొంగలు, లంగలు పదవుల్లోకి వస్తారని ఊహించలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందుకే ఐదు సంవత్సరాల పాటు పదవిలో ఉండే విధంగా రాజ్యాంగం రాశారని అన్నారు. లేకుంటే దేశంలో రేవంత్ లాంటి మోసాగాళ్లను రీకాల్ చేసే వ్యవస్థను కూడా ప్రవేశపెట్టేవారని అన్నారు. రాజకీయాల్లో తిట్లు వాడడం తమకు ఇష్టం లేదని చెప్పారు. కానీ రేవంత్ రెడ్డికి ఆయన భాషలో చెప్తేనే అర్థమవుతుందని మాట్లాడాల్సి వస్తుందని.. కుక్క కాటుకు చెప్పు దెబ్బ అన్నట్లు మేము కూడా తిట్లు వాడక తప్పడం లేదని వ్యాఖ్యలు చేశారు.


## పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటు చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటు చేస్తాం. మాజీ సీఎం కేసీఆర్ ఆంధ్ర ప్రాంతానికి నీళ్లు ఇవ్వడం గురించి మాత్రమే ఆలోచించారు. రాష్ట్ర జలహక్కుల విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ మేం రాజీపడేది లేదు" అని శ్రీధర్‌బాబు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఆడబిడ్డలు ఆశీర్వదిస్తేనే ఇల్లు అయినా, ప్రభుత్వం అయినా చల్లగా ఉంటుందన్నారు. " ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. ఏ వ్యాపారమైన మహిళలకే ఇవ్వాలని మంత్రి సీతక్క చెప్పారు. ఇల్లు ఇచ్చినా, రేషన్ కార్డు ఇచ్చినా మహిళల పేరు మీదే ఇవ్వాలంటున్నారు. రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో ఒకేసారి రూ.21వేల కోట్లు వేశాం. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లు వేశాం. తక్కువ ఇబ్బందులు, ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను రైతులు ఎంచుకోవాలి" అని సూచించారు.

## సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలి

**హైదరాబాద్:** తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీలో మొదటి అంశమే బనకచర్ల అని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ.. బనకచర్ల ప్రస్తావనే రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని.. ఆయన మాటలు, చేతలకు పొంతన ఉండదని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్టు, ఇతర అంశాల పరిష్కారానికే కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారని ఆయన చెప్పారు.



"రాష్ట్రంలో భాజపా, తెదేపా రిమోట్ పాలన కొనసాగుతోంది. కమిటీ నిర్ణయాన్ని అంగీకరిస్తామని సీఎం రేవంత్ చెప్పడం సబబు కాదు. బనకచర్లపై కేంద్రం భేటీయే తప్పు.. సీఎం పాల్గొనడం మరో తప్పు. 4 కేంద్ర సంస్థలు తిరస్కరించిన ప్రతిపాదనపై సమావేశం ఎలా నిర్వహిస్తారు? రాష్ట్రానికి ద్రోహం చేస్తూ సీఎం మరణశాసనం రాశారు. బేషరతుగా ఆయన క్షమాపణ చెప్పాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

## ట్రంప్ ఏకపక్ష వాణిజ్య విధానం

అమెరికాతో భారత్ కుదుర్చుకోవలసిన వాణిజ్య ఒప్పందంలో ట్రంప్ విధించిన గడువు జూలై తొమ్మిదితో ముగిసింది. ఈ విషయంలో ఉభయ దేశాల మధ్య చర్చలు జరుగుతుండగానే ట్రంప్ ఏకపక్షంగా భారత్‌లో వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించారు. దీనిపై ప్రధాని మోడీ స్పందించలేదు. ఈ ఒప్పందం ప్రకారమైతే అమెరికా కోసం భారత్ మార్కెట్‌ను తెరవాలి. తన వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకోవడానికి అవకాశం కల్పించాలి. మన మార్కెట్‌లోకి అమెరికా ఉత్పత్తులైన డెయిరీ, పౌల్ట్రీ, మొక్కజొన్న, సోయాబీన్, బియ్యం, గోధుమలు, ఇథనాల్, సిట్రస్ పండ్లు, బాదం, యాపిల్,ద్రాక్ష, క్యానడ్ పీచస్,చాక్‌లెట్స్ ఇవి దిగుమతి అయితే దేశ వ్యవ సాయ రంగానికి తీవ్రనష్టం. ఎందు కంటే, భారత జనాభా 146కోట్ల మందికి సరిపడా ఆహార ధాన్యాలు ఇక్కడే ఉత్పత్తి అవుతున్నాయి. వీటిని అమెరికా నుండి దిగుమతి చేసుకుంటే వ్యవసాయ రంగంపై ఆధారపడిన సన్న,చిన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోతారు. అమెరికాలో సబ్సిడీలెక్కువ. అందులో వ్యవసాయంపై ఆధారపడిన వారు కేవలం ఐదు శాతం మాత్రమే. అక్కడ యావరేజ్ కమతం 187 హెక్టార్లు. భారతదేశంలో ఒక హెక్టార్‌లోపు మాత్రమే వస్తుంది. కాబట్టి అమెరికాలో దిగుబడి బాగా ఉంటుంది. భారత మార్కెట్ లో వ్యవసాయం, పాల ఉత్పత్తుల రంగంలో తమ ఉత్పత్తులను తెరవాలనేది అమెరికా డిమాండ్. ఈ ఉత్పత్తుల దిగుమతులపై విధిస్తున్న సుంకాలను తగ్గించమని భారత్‌పై ఒత్తిడి తెస్తోంది. అమెరికా ప్రధానంగా గోధుమ,బియ్యం,పాల ఉత్పత్తులు,సోయా,పిస్తా,బాదం వంటి ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను తగ్గించాలని కోరుతోంది. అమెరికన్ కంపెనీలు అమెజాన్,వాల్‌మార్ట్ వంటి సంస్థలు నేరుగా భారత మార్కెట్‌లోకి ప్రవేశించి తమ ఉత్పత్తులను సులభంగా విక్రయించేందుకు ఇది సహాయపడుతుంది. అయితే ఈ ఉత్పత్తులు చౌకధరలకు అందిస్తే భారతదేశ రైతులు తీవ్రనష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఆహార భద్రత కింద వ్యవసాయ ఉత్పత్తుల ధరలను కూడా కేంద్ర ప్రభుత్వం నియంత్రణలో ఉంచుతుంది. దీంతో మన రైతులకు గిట్టుబాటు ధరలు కూడా రావడం లేదు. జన్యుపరమైన మార్పులతో అమెరికా పండించిన ఆహార పంటలను ఉత్పత్తి చేస్తుంది. ప్రధానంగా మొక్కజొన్న, సోయాబీన్స్ వంటివి వీటితో పాటు పశువులకు అవసరమైన దానా సప్లరు చేయడానికి ఒప్పం దం చేసుకోవాలని చూస్తుంది. గతంలో మనదేశం డెయిరీ ఎగుమతులపై ఆంక్షలు విధించింది. ఇప్పుడు దాన్ని ఎత్తివేయాలని అమెరికా కోరుతున్నది. ఇండియా సాధారణంగా 17శాతం టారిఫ్ వేస్తున్నది. దీన్ని ఇప్పుడు టారిఫ్ కిందకు తీసుకురావాలని చెప్ప కుండా 3.3శాతం టారిఫ్ అమలు చేయాలంటోంది. అమెరికా మన ఎగుమతులపై 26శాతం టారిఫ్‌లు పెంచింది. తమ వాణిజ్యలోటును తగ్గించుకునేందుకు వ్యవసాయ ఉత్పత్తులను భారత్‌కు ఎగుమతి చేయాలనుకుంటోంది. దీంతో అమెరికా లోని రైతులకు లాభం చేకూరుతుంది. అమెరికా ఉత్పత్తులు మన దేశంలోకి వస్తే మన పంటలకు ధరలు లేక రైతుల ఆదాయాలు పడిపోతాయి. పైగా రైతులు అనివార్యంగా వ్యవసాయ రంగం నుంచి తప్పుకుని ఆహార పంటలను తగ్గించాల్సి వస్తుంది. అమెరికాలో మొక్క జొన్న, సోయాబీన్, గోధుమ, బియ్యం వంటి పంటలపై నూతన వ్యవసాయ బిల్లులతో 61డాలర్ల నుండి 175డాలర్లకు సబ్సిడీ పెంచారు. అంటే 150శాతం. పంట బీమా సబ్సిడీ,అగ్రికల్చర్ రిస్క్ కవరేజీ కూడా కనీస దిగుబడి కంటే తక్కువ వస్తే మాత్రమే అంత మొత్తం సబ్సిడీ ఇస్తారు. ధర కోల్పో యిన కవరేజ్ కూడా జాతీయ సగటు ధర కంటే మార్కెట్‌లో తక్కువ ధరకు సరుకు అమ్మితే ఆ మొత్తం సబ్సిడీ ఇస్తారు. పంట ఉత్పత్తి, పర్యావరణహిత పంటలకు మాత్రమే సబ్సిడీ ఇస్తారు. అమెరికాలో చిన్న రైతులకు కేవలం 39శాతం సబ్సిడీలిస్తే పెద్ద రైతులకు 69శాతం సబ్సిడీ ఇస్తున్నారు. ఈ సంఖ్య చాలా పెద్దగా ఉంటుంది. అమెరికాలో చిన్నరైతు అంటే 500 ఎకరాలలోపు ఉన్నవారే. అమెరికా బడ్జెట్‌లో 6.8ట్రిలియన్ డాలర్లు కేటాయించినది. ఒక ట్రిలియన్ అంటే రూ.వెయ్యి కోట్లు. అంటే 6లక్షల 80వేల కోట్ల డాలర్లు. అయితే భారతదేశం వ్యవసాయ రంగానికి కేవలం 2.5శాతం మాత్రమే సబ్సిడీ ఇస్తున్నది. ఈ రకంగా భారతీయ వస్తువులపై అమెరికా ప్రతీకార సుంకాలు విధించిన పక్షంలో వ్యవసాయ ఉత్పత్తులు, రసాయనాలు, ఫార్మా,వైద్య పరికరాలు,విద్యుత్తు పరికరాలు, యంత్రాలతోసహా అనేక రంగాలకు చెందిన వస్తువులపై ప్రతి కూల ప్రభావం పడుతుంది. అమెరికా,భారత్ విధించే దిగుమతి సుంకాల రేట్ల మధ్య చాలా తేడా ఉన్న కారణంగా ట్రంప్ ప్రభుత్వం నుంచి అదనపు కస్టమ్స్ సుంకాలను ఈ రంగాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అమెరికా,భారత్ మధ్య రసాయనాలు,ఫార్మసీ వస్తువుల దిగు మతి సుంకంలో 8.6 శాతం తేడా ఉంది. ట్రంప్ విధించే ప్రతీకార సుంకాల కారణంగా అమెరికాకు దిగుమ తయ్యే భారతీయ వస్తు వులపై నికరంగా 310 కోట్ల డాలర్ల అంటే సుమారు 26,483 కోట్ల రూపాయలు నష్టం ఏర్పడగలదు. ఇది భారత జీడీపీపై 0.1 శాతం ప్రభావం చూపగలదు. అందుకే ట్రంప్ టారిఫ్‌లను కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించాలి.


# లక్ష్యానికి దూరంగా అంతర్జాతీయ క్రిమినల్ న్యాయ స్థానం



ఒక్క అమాయకుడికి కూడా అన్యాయము జరగకూడదన్న సూత్రము న్యాయ వయ్వస్థకు పునాది. అంతర్జాతీయ న్యాయ దినోత్సవం, అనేది "అంతర్జాతీయ క్రిమినల్ జస్టిస్ దినోత్సవం" అని కూడా పిలువ బడుతుంది. దీనిని ప్రపంచ వ్యాప్తంగా జూలై 17 న జరుపుకుంటారు. యుద్ధ నేరాల ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజకీయ నేతలపై విచారణ జరిపేందుకు ఒక అంతర్జాతీయ న్యాయస్థానం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను మొట్టమొదటిసారి 1919లో జరిగిన పారిస్ శాంతి సదస్సులో కమిషన్ ఆఫ్ రెస్పాన్సిబిలిటీస్ తెరపైకి తీసుకొచ్చింది. లీగ్ ఆఫ్ నేషన్స్ ఆధ్వర్యంలో నవంబరు 1–16, 1937 మధ్య జెనీవాలో జరిగిన సదస్సులో ఈ అంశాన్ని మరోసారి ప్రస్తావించారు. రెండో ప్రపంచ యుద్ధం సందర్భంగా చోటుచేసుకున్న దురాగతాలపై విచారణ జరిపేందుకు ఒక శాశ్వత అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని 1948లో మొదటిసారి ఐక్యరాజ్య సమితి సాధారణ సభలో గుర్తించారు. రెండో ప్రపంచ యుద్ధం తరువాత నాజీ యుద్ధ నేరాలపై దర్యాప్తు జరిపిన ఒక పరిశోధకుడు, న్యూరెంబర్గ్‌లో అమెరికా అధికారిక యంత్రాంగం జరిపిన పన్నెండు సైనిక విచారణల్లో ఒకటైన ఐన్‌శాట్జ్‌గ్రూపెన్ విచారణలో అమెరికా సంయుక్త రాష్ట్రాల ఆర్మీ ప్రధాన న్యాయవాదిగా వ్యవహరించిన బెంజమిన్ బి. ఫెరెంజ్... ఒక అంతర్జాతీయ చట్ట పాలన, ఒక అంతర్జాతీయ క్రిమినల్ న్యాయ స్థానం ఏర్పాటుకు ప్రధాన మద్దతుదారుగా మారారు. 1975లో ప్రచురించిన 'డిఫైనింగ్ ఇంటర్నేషనల్ అగ్రెషన్ – ది సెర్చ్ ఫర్ వరల్డ్ పీస్' అనే తన మొదటి పుస్తకంలో, ఒక అంతర్జాతీయ న్యాయస్థానం ఏర్పాటు కోసం వాదించారు. అలా ఒక శాశ్వత అంతర్జాతీయ న్యాయస్థానాన్ని సృష్టించాలని ప్రతిపాదన రావడంతో, 1989లో ఈ ఆలోచనకు రూప కల్పన చేసేందుకు, ముసాయిదాను తయారు చేసేందుకు నడుం బిగించ బడింది. యుగోస్లావియా, రువాండాల్లో యుద్ధ నేరాలపై విచారణ జరిపేందుకు న్యాయస్థానాలు తొలుత ఏర్పడ్డాయి. దీంతో ఒక శాశ్వత అంతర్జాతీయ క్రిమినల్ న్యాయస్థానం ఏర్పాటు అవసరం మరింత ప్రాధాన్యత పొందింది. ఇందుకు సంబంధించి ఒక ఒప్పందాన్ని ఖరారు చేసే లక్ష్యంతో ఐక్య రాజ్య సమితి సాధారణ సభ జూన్ 1998లో రోమ్ నగరంలో ఒక సదస్సును ఏర్పాటు చేసింది. 21 దేశాలు ఈ ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. ఒప్పందానికి చైనా, ఇరాక్, ఇజ్రాయెల్, లిబియా, ఖతర్, యునైటెడ్ స్టేట్స్, యెమెన్ ఏడు దేశాలు వ్యతిరేకంగా ఓటు వేశాయి. జూలై 17, 1998న అంతర్జాతీయ క్రిమినల్ న్యాయ స్థానం రోమ్ శాసనం, 120 – 7 ఓట్ల తేడాతో ఆమోదిం చబడింది. ఇదే రోజున అంతర్జాతీయ న్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. ఏప్రిల్ 11, 2002న రోమ్ శాసనం సభ్య దేశాల ఆమోదంతో ఒక బంధన ఒప్పందంగా మారింది. శాసనం న్యాయబద్ధంగా జులై 1, 2002 నుంచి అమల్లోకి వచ్చింది. ఐసీసీ (ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు) కు ఆ రోజు తరువాత జరిగిన నేరాలపై మాత్రమే విచారణ జరిపే అధికారాన్ని కల్పించారు. 18 మంది న్యాయమూర్తులతో కూడిన మొదటి ధర్మాసనాన్ని సభ్యదేశాల సభలో ఫిబ్రవరి 2003లో ఎన్నుకోవడం జరిగింది. ఈ న్యాయమూర్తులు మార్చి 1, 2003న న్యాయస్థాన ప్రారంభ సెషన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. అంతర్జాతీయ న్యాయస్థానం, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు రెండూ వేరు వేరు సంస్థలు. వీటి రెండిటికీ పరిధి ఉంది. అంతర్జాతీయ న్యాయస్థానం లేదా ప్రపంచ న్యాయస్థానం ఐక్యరాజ్యసమితి ప్రాథమిక న్యాయ అంగంగా నెదర్లాండ్ లోని హేగ్ నగరంలోగల, శాంతి సౌధం లో యున్నది. దీని ప్రధాన కార్యక్రమం, సభ్యదేశాల ద్వారా సమర్పించబడిన "న్యాయపర వాదనలు" ఆలకించడం, తీర్పు చెప్పడం. అయితే దీని యొక్క విచారణలు ఎక్కడైనా జరగవచ్చు. ఆగస్టు 2010 నాటికి, 113 దేశాలు న్యాయస్థానంలో సభ్య దేశాలయ్యాయి, దాదాపుగా అన్ని ఐరోపా మరియు దక్షిణ అమెరికా దేశాలు, ఆఫ్రికాలోని సగం దేశాలు ఇప్పుడు దీనిలో సభ్య దేశాలుగా ఉన్నాయి. మానవాళి చరిత్రలో మొట్టమొదటిసారి, ఒక అంతర్జాతీయ న్యాయస్థానానికి ఒక వ్యక్తికి నష్టపరిహారాన్ని మరో వ్యక్తి చెల్లించాలని ఆదేశించే అధికారాన్ని కల్పించారు. ఒక అంతర్జాతీయ న్యాయస్థానానికి ఇటువంటి అధికారం కల్పించడం కూడా ఇదే మొదటిసారి. కనీసం 139 దేశాల్లో అనుమానిత నేరాల గురించి న్యాయస్థానానికి ఫిర్యాదులు అందాయి. న్యాయస్థానం ఐదు కేసులపై విచారణలు ప్రారంభించింది: ఉత్తర ఉగాండా, డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, డార్ఫూర్ (సూడాన్) మరియు రిపబ్లిక్ ఆఫ్ కెన్యా కేసులపై ఈ న్యాయస్థానం విచారణలు చేపట్టింది. న్యాయస్థానం పదహారు మంది వ్యక్తులను దోషులుగా నిర్ధారించింది. వీరిలో ఏడుగురు పరారీలో ఉండగా, ఇద్దరు మరణించారు (లేదా మరణించినట్లు విశ్వసిస్తున్నారు), నలుగురు నిర్బంధంలో ఉన్నారు. ముగ్గురు స్వచ్ఛందంగా న్యాయస్థానం ఎదుట లొంగి పోయారు. 2007 అక్టోబరు 4నాటికి కనీసం 139 దేశాల్లో అనుమానిత నేరాలకు సంబంధించి విచారణకర్తకు 2889 సమాచారాలు వచ్చాయి. అయితే ప్రాథమిక సమీక్ష తరువాత, ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులను న్యాయస్థానం యొక్క అధికార పరిధికి వెలుపల ఉన్న పరిస్థితులుగా గుర్తించి తోసిపుచ్చడం జరిగింది. ఐసిసికి 123 సభ్య దేశాల మద్దతు ఉందని చెపుతున్నా, ఐసిసి ఒక న్యాయ వ్యవస్థగా రోమ్ స్టాచ్యూట్‌కు కట్టుబడి, స్వతంత్రంగా, నిష్పాక్షికంగా పని చేస్తుందని ప్రకటిస్తున్నా, లక్ష్య సాధనకు బహుదూరంలో ఉంది. అమెరికా ఆంక్షల నీడలు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) మీద కూడా పడడం, సభ్య దేశాల సహకార లోపం తదితర కారణాలతో ఆశించిన ఫలితం రావడం లేదు.

# తుర్రేబాజ్ ఖాన్ పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకం





భారత ప్రథమ స్వతంత్ర సంగ్రామంగా పేరెన్నిక గన్న 1857 సిపాయిల తిరుగుబాటు ఉత్తర భారతావనిలో ప్రారంభం అయినా దాని ప్రభావం దక్షిణ భారతదేశానికీ విస్తరించింది. ఈ తిరుగుబాటుకు నిజాం పరిపాలనా ప్రాంతమైన హైదరాబాద్ కు సంబంధాన్ని సూచించే చారిత్రక అంశమే తుర్రేబాజ్ ఖాన్ మార్గదర్శక జీవితం. ఆధునిక మారణ ఆయుధాలు కలిగి, అపారమైన సైనిక బలగాలున్న బ్రిటీష్ వారికి ఎదుర్కోవడం, ఎదురొడ్డి పోరాడడం ఆత్మహత్యా సదృశమని తెలియని వారుండరంటే అతిశయోక్తి కానేరదు. పోరు బాటలో మరణం పాలకులను తరిమి కొట్టేందుకు నడుం కట్టి, ఆయుధం చేతపట్టి, కదన రంగాన్ని ఎన్నుకుని పోరాడి అసువులు బాసి, అమరులైన పోరాట యోధులలో పఠాన్ తుర్రేబాజ్ ఖాన్ ఒకడు. అందుకే చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయాడు. పఠాన్ తుర్రేబాజ్ ఖాన్ పరాక్రమాలకు పెట్టింది పేరైన రొహిల్లా సైనిక పటాలానికి చెందిన నాయకుడు. ప్రఖ్యాతి చెందిన అరబ్బులు, రొహిల్లాలు గల సైనిక దళానికి నాయకత్వం వహించిన తుర్రేబాజ్ ఖాన్, హైదరాబాద్ నివాసి పఠాన్ రుస్తుం ఖాన్ కుమారుడు. ఆయన బ్రిటిషు సైన్యంలో చేరి ఔరంగాబాదు బ్రిటీష్ కంటోన్మెంటులో జమేదారుగా పని చేశాడు. 1857లో మీరట్ లో ప్రారంభమైన తిరుగుబాటు బావుటా హైదరాబాద్ కు చేరడంతో... హైదరాబాద్లో తుర్రేబాజ్ ఖాన్, మౌల్వీ అల్లావుద్దీన్ నేతృత్వంలో జరిగిన తిరుగుబాటు, రెసిడెన్సీలో ఖైదీగా ఉన్న జమేదార్ చీదా ఖాన్ను విడిపించడానికి అవసర మైనది. చరిత్రాత్మక మక్కా మసీదు నుండి బయలుదేరి, బ్రిటిష్ ఆధిప త్యానికి చిహ్నమైన హైదారాబాద్ రెసిడెన్సీ మీద సుమారు ఐదు వందల మంది సాహసికులతో 1857జూలై 17న సాహసోపేతమైన దాడి చేశారు. రెసిడెన్సీ గోడకు సమీపంలో ఉన్న రెండు ఇళ్లను ఖాళీ చేయించి అందులో నుంచి గోడను ధ్వంసం చేసి రెసిడెన్సీలోకి ప్రవేశించారు. వీరి వెంట ఐదు వేలకు పైగా రొహిల్లాలు, అరబ్బు, విద్యార్థులు, ఇతర సామాన్యులూ ఉన్నారు. కానీ, దాడి గురించిన సమాచా రాన్ని నిజాం మంత్రి తురబ్ అలీ ఖాన్ బ్రిటీషర్లకు చేర వేయడంతో గోడను ధ్వంసం చేసి రెసిడెన్సీలోకి తుర్రెబాజ్ సారథ్యంలో తిరుగు బాటు దారులు ప్రవేశించగానే బ్రిటీష్ సైన్యం సాయుధులై ప్రతిదాడికి సిద్ధంగా ఉన్నారు. జులై 17 సాయంత్రం ఆరు.. ఏడు గంటల ప్రాంతంలో మొదలైన ఈ పోరాటం తెల్లవారు జామున నాలుగు గంటల వరకు జరిగింది. దాడిలో పలువురు సహచరులను కోల్పోయిన ఖాన్, బ్రిటిష్ – నిజాం బలగాలకు 1857 జూలై 22న పట్టు బడ్డారు. ఆయనకు ప్రభుత్వం ద్వీపాంతరవాస శిక్ష విధించి, యావదాస్తిని పాలకులు స్వాధీనం చేసుకున్నారు. కాపలాగా పెట్టిన సెంట్రీలలో కూడా మాతృభూమి పట్ల అభిమానాన్ని ప్రేరేపించి, వారి సహకారంతో 1859 జనవరి 18న జైలు నుండి తప్పించు కున్నాడు. ఆగ్రహించిన ప్రభుత్వం తుర్రేబాజ్ ఖాన్ను పట్టితెచ్చిన వారికి 5వేల రూపాయల నగదు నజరానాను జనవరి 19న ప్రకటించింది. నిజాం నవాబు ప్రకటించిన నజరానాకు ఆశపడిన కుర్బాన్ అలీ అనే నమ్మక ద్రోహి తుర్రేబాజ్ ఖాన్ ఆచూకిని బహిర్గతం చేశాడు. ఆ సమాచారంతో 1859 జనవరి 24న, మెదక్ జిల్లాలోని తూప్రాన్ అను గ్రామం మీద నిజాం, బ్రిటిష్ సైన్యాలు విరుచుకు పడ్డాయి. పోరాటంలో శత్రువు తుపాకి గుండ్లకు తుర్రేబాజ్ ఖాన్ గురైనాడు. తరువాత ఆ యోధుని మృత దేహాన్ని బ్రిటిషు సైన్యాలు హైదారాబాద్ కు తరలించాయి. ఆయన భౌతిక కాయానికి అంత్య క్రియలు జరపకుండా ఇనుప సంకెళ్ళతో కట్టేసి ప్రస్తుతం సుల్తాన్ బజారు పోలీసు స్టేషన్ ఉన్న చోట, ఇలాంటివి పునరావృతం కాకుండా, స్థానికుల్లో భయాందోళనలు కలిగించేందుకు బహిరంగంగా వేలాడ దీశారు. స్వాతంత్ర్య సంగ్రామ చరిత్ర పుటలలో స్థానం పొంది అమరుడై, చిరస్మరణీయుడైన తుర్రేబాజ్ ఖాన్ పఠాన్, శ్రీ మౌల్వీ అల్లావుద్దీన్ తదితర యోధుల దాడి సంఘటనలకు గుర్తుగా, వీరయోధుల స్మారకార్థం, హైదరాబాదు నగరం నడి బొడ్డున గల కోటిలోని సిటీ బస్టాండు వద్ద (అది అనాటి రెసిడెన్సీ ప్రాంతం) స్వతంత్ర భారత ప్రభుత్వం 1957లో స్మారక స్థూపాన్ని నిర్మించింది. అలాగే కోటి విమెన్స్ కాలేజీ నుంచి పుల్లి బౌలీ ఎక్స్ రోడ్ వరకు ఉన్న దారికి తుర్రెబాజ్ ఖాన్ పేరు పెట్టారు. కానీ, దాన్ని ఆ పేరుతో వ్యవహరించడం మరిచి పోవడం జరిగింది. స్థానిక పోరాట యోధుడి గురించి స్మరించడం, పాఠ్యాంశాల్లో చేర్చడం, భావి తరాలకు తెలియ చేయడం అత్యవసరం.

# కాప్రా డివిజన్ అభివృద్ధికి రూ.కోటి 33 లక్షలతో చేపట్టనున్న పనులు

**మందుముల పరమేశ్వర్‌రెడ్డి,స్వర్ణరాజ్ శివమణి,ల కృషి ఫలితం**

**ఉప్పల్,జూలై16 (సూర్యరేఖ)** కాప్రా డివిజన్‌కు మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. డివిజన్‌లోని కాలనీలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఏకంగా రూ.కోటి 33 లక్షల నిధులను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి,కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి,లు మంజూరు చేయించారు. బుధవారం మంజూరైన నిధులకు సంబంధించిన పత్రాలను కాలనీవాసులకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్లోని ఆయన నివాసంలో అందజేశారు. ఈ నిధులతో త్వరలోనే అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. డివిజన్‌కు భారీగా నిధులను మంజూరు చేసినందుకు ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి,స్వర్ణరాజ్ సీఎం రేవంత్ రెడ్డి,కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాప్రా డివిజన్‌లోని ఎల్లారెడ్డిగూడ శ్మశానవాటికలో అభివృద్ధి, సౌకర్యాల కల్పనకు రూ.84 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో స్మశాన వాటికలో సమస్యలు తీరిపోనున్నాయి. మరోవైపు డివిజన్‌లో కృష్ణానగర్ ఎల్లారెడ్డిగూడలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సైతం మరో రూ.49.50 లక్షలు మంజూరు అయ్యాయి. ఆయా కాలనీలవాసులకు నిధుల మంజూరుకు సంబంధించిన పత్రాలను పరమేశ్వర్‌రెడ్డి స్వర్ణరాజ్ లు అందచేశారు.



**-సీఎం రేవంత్‌రెడ్డి గారి చొరవతోనే నిధులు:పరమేశ్వర్‌రెడ్డి**

ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు భారీగా నిధులను రాబట్టి పనులను చేపడుతున్నట్టుగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. అత్యధికంగా నిధులు రావడంలో సీఎం రేవంత్‌రెడ్డి గారి ప్రత్యేక చొరవ ఉందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులను రాబట్టేందుకు కృషి చేయనున్నట్టుగా తెలిపారు. కార్యక్రమంలో చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ,విఠల్ నాయక్ కాప్రా డివిజన్ అధ్యక్షులు కోబారి నాగశాషు, పూర్ణ యాదవ్, మల్లా రెడ్డి,నాగరాజు శ్రీధర్ రెడ్డి, సత్తి రెడ్డి, అల్లం మల్లేష్, రాకేష్ యాదవ్,అల్లం లక్ష్మణ్, తండా జ్ఞానేశ్వర్ గౌడ్, మాధురి ధోమధర్ రెడ్డి, వర్ల రామ్ రెడ్డి,కోరమ శ్రీశైలం,అల్లాడి కుమార్ యాదవ్, ధుబాల నర్సింగ్, కావలి బాలయ్య, అశోక్,ఎల్లారెడ్డి గూడ గ్రామ వాసులు,కృష్ణానగర్ కాలనీ సభ్యులు ,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ని కలిసిన ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు..



**ఉప్పల్,జూలై16(సూర్యరేఖ)** మల్కాజిగిరి సర్కిల్ నుండి జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ కు బదిలీపై వచ్చి ఉప్పల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ గా రాజు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీని శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు డీసీతో స్థానికంగా ఉన్న సమస్యలపై చర్చించారు. త్వరలోనే సమస్యలను పరిశీలించి సత్వరమే పరిష్కరిస్తానని డిసి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్,కార్యదర్శి గోసుల విజయ్ కుమార్,డాన్ బిక్షపతి,ఒంపు లక్ష్మణ్,కుమార్ పాల్గొన్నారు.

## 5ఏళ్లు దాటాక పిల్లలకు ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి..

**7ఏళ్లు దాటితే డీయాక్టివేట్..**




**బెల్లంపల్లి,జూలై16 (సూర్యరేఖ)** బాల ఆధార్ తీసుకున్న పిల్లలు ఐదేళ్ల తర్వాత తప్పనిసరిగా వేలిముద్రలు,కనుపాపలు,ఫొటో అప్‌డేట్ చేయాలని లేకపోతే వారి ఆధార్ డీ యాక్టివేట్ అవుతుందని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ పేర్కొంది. ఐదేళ్ల లోపు పిల్లలకు బయోమెట్రిక్,ఐరిస్ అవసరం లేకుండా కేవలం ఫొటో మాత్రమే తీసుకొని యూఐడీఏఐ బాల ఆధార్ ఇస్తుంది. అటువంటి పిల్లలు ఏడేళ్లు దాటక మునుపే తప్పనిసరి వారి బయోమెట్రిక్,ఐరిస్,ఫొటోను వారి దగ్గరలోని ఆధార్ కేంద్రాలలో అప్‌డేట్ చేసుకోవాలని వారి ఆధార్‌లో నమోదై ఉన్న ఫోన్ నెంబర్‌కు యూఐడీఏఐ సందేశాలు పంపించింది. ఐదు నుంచి ఏడేళ్ల లోపు పిల్లలు ఆధార్ అప్‌డేట్ చేసుకుంటే ఉచితమని,ఏడేళ్లు దాటిన పిల్లలకు రూ.100 చెల్లించాలని తెలిపింది.

# కమిటీల పేరుతో కాలం గడుపుతున్న గెలిచిన సంఘం


**లాభాల ప్రకటనపై మూగనోము ఎందుకు.?**

**సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి**



**మందమర్రి,జులై16(సూర్యరేఖ)** కమిటీల పేరుతో కాలం గడుపుతున్న ప్రాతినిధ్య సంఘం కార్మికుల లాభాల ప్రకటనపై మౌనం ఎందుకు వహిస్తున్నారని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి ప్రశ్నించారు. బుధవారం కాసిపేట-2 గనిపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్మిక సమస్యలపై సిఐటియు కల్పిస్తున్న అవగాహనను గత కొంత కాలంగా గమనించి సురేష్ ఆధ్వర్యంలో ముందుకు వచ్చిన కార్మికులకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి కండువాలు కప్పి యూనియన్ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గెలిచిన సంఘం స్ట్రక్చర్ సమావేశాలలో మాట్లాడుతున్నామని చెబుతూ కాలపరిమితులు లేని కమిటీల పేరు చెప్పి కాలం గడుపుతున్నారే తప్ప సమస్యల పరిష్కారానికి కృషి చేయడం లేదని విమర్శించారు. ఇప్పటికే క్యాడర్ స్కీముల కమిటీ పేరుతో ఆరు నెలలు గడిపారని, మారుపేరులతో సమస్యపై గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో కమిటీ అని చెప్పి చేతులెత్తేసారని ఇక కార్మికులందరూ ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న సొంతింటి కల కోసం ఊసే ఎత్తడం లేదని,పైగా యాజమాన్యం ఎంతో ఖర్చు పెట్టి కొత్త క్వార్టర్ లు కడుతున్నామంటే వ్యతిరేకించకుండా చూస్తూ ఉండిపోవడం ఏ విధంగా సరైనదని అన్నారు. దానికి బదులు ఎవరి క్వార్టర్ వారికే ఇస్తే యాజమాన్యంపై ఎలాంటి భారం పడకుండా సొంతింటి కల నెరవేరుతుందని,పెర్క్ పై ఆదాయపన్ను మాఫీలో అధికారులకు లేని అడ్డంకి కార్మికులకు ఎందుకు వస్తుందో స్ట్రక్చరల్ సమావేశాల్లో ప్రశ్నించకుండా కాల పరిమితి లేని కమిటీకి ఒప్పుకున్న ఘనత ఈ గుర్తింపు సంఘానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికే లాభాలు ప్రకటించాల్సిన యాజమాన్యం ప్రకటించకుండా ఆలస్యం చేయడం సరికాదని ఈ నెలలో లాభాలు ప్రకటించి వాటా చెల్లించాలని, స్థానిక సంస్థల ఎన్నికల పేరు చెప్పి లాభాల వాటా ఆలస్యం చేసే అవకాశం లేకపోలేదని సింగరేణిలో నిర్వహించిన ఎన్నికలకు రెండు సంవత్సరాల కాలపరిమితి గడువు ముగియ వస్తున్నందున గెలిచిన సంఘం ఇప్పటికైనా ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు ప్రాతినిధ్య సంఘం పదేపదే వినతి పత్రాలు ఇస్తూ శాలువాలు, బొకేలకే పరిమితమయ్యారని, మరోవైపు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెస్తున్న పని గంటల పెంపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఒకవైపు సమ్మెకు మద్దతు తెలిపిన ఐఎన్టియుసి ఇంకోవైపు అసంఘటిత రంగంలో పని గంటల పెంపుకై కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన జీవోపై కనీస వేతనాల చైర్మన్ స్పందించి తన వైఖరి తెలియజేయాలని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యలపై అనునిత్యం అవగాహన కల్పించడానికి క్లాసులు నిర్వహిస్తూ ముందుకు పోతున్నామని తెలిపారు. కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో కార్మికులందరూ భాగస్వామ్యం కావాలని నిజాయితీగా పనిచేసే యూనియన్ లో ఉండి సమస్యలపై అటు యాజమాన్యం ప్రభుత్వాలతో పోరాటాలు చేసేలా సన్నద్ధం కావాలని ఆయన కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్. వెంకటస్వామి,అల్లి రాజేందర్,లతో పాటు రాష్ట్ర నాయకులు నరహరి ప్రచార కార్యదర్శి మెందు శ్రీనివాస్,పిట్ సెక్రటరీ బుద్ధ సురేష్ ధనిశెట్టి సురేష్, కటకం రమేష్ మహేష్ నవీన్ పంబాల హనుమంతు, శరణ్,ప్రదీప్,దుర్గం హనుమంతు,రాజేందర్,లు పాల్గొనగా యూనియన్ లో చేరిన వారిలో రాజశేఖర్, వినోద్ వెంకటేష్ సంతోష్ చైతన్య రాజశేఖర్ సంపత్ రాజు వెంకటేశ్ రాము రంజిత్ గురు తదితరులు ఉన్నారు.

## బాదిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి




**నిజాంపేట,జూలై16(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన ఆనరాశి పోచయ్య (45) ఇటీవల గుండెపోటుతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బీ ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి,అతని సన్నిహితుల ద్వారా మృతుని కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు చల్మేటి నాగరాజు,మండల యూత్ అధ్యక్షులు మావురం రాజు,బజార్ చిన్న తిరుమల గౌడ్,పంపరినగేష్,తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు మందలించడంతో యువతి ఉరివేసుకొని ఆత్మహత్య..



**నిజాంపేట,జూలై16(సూర్యరేఖ)** మండల పరిదిలోని రాంపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ మదహ(15) అనే బాలిక ఈ సంవత్సరం పదవ తరగతి పాస్ కాగాపై చదువుల కొరకు ఇంటర్మీడియట్ మైనారిటీ కాలేజ్ కామారెడ్డిలో సీటు వచ్చినందున ఆర్థిక పరిస్థితి బాగా లేనందున పై చదువు వద్దని తల్లిదండ్రులు మందలించడంతో మనస్థాపానికి చెంది బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నదని మృతురాలి తల్లి మదీనా ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ పేర్కొన్నారు.

## నిజాంపేట రైతుల రుణమాఫీ జాబితా విడుదల..

**నిజాంపేట,జూలై16(సూర్యరేఖ)** మండల కేంద్రానికి సంబంధించి 430 మందికి గాను 2,65,76,873,00 రుణమాఫీ జరిగినట్లు మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి రమ్య తెలిపారు. రుణమాఫీ అయిన రైతుల జాబితాను గ్రామపంచాయతీ ఆవరణలో ఫ్లెక్సీలను వేయించామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చెయ్యలేదని విమర్శించడం తగదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట కట్టుబడి ఉండి ఏకకాలంలోనే రైతులందరికీ రుణమాఫీ చేసి రైతుల ఆపద్బాంధవుడుగా నిలిచారన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రిగా గెలిచిన తర్వాత తొలి సంతకం రుణమాఫీపై చేశారని,అలాగే 2025లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి,రుణమాఫీ



చేయడం కాంగ్రెస్ పార్టీ ఘనత కొనియాడారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు కళ్ళు తెరిచి చూడాలని పలుమార్లు కాంగ్రెస్ పార్టీ విమర్శించడం తగదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్సింలు,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు అన్యాయం చేస్తుందనే బిజెపి పార్టీకి రాజీనామా

**భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసిన పంజా విజయ్ కుమార్**



**నిజాంపేట,జూలై16(సూర్యరేఖ)** బీసీలకు భారతీయ జనతా పార్టీ అన్యాయం చేస్తుందని బిజెపి పార్టీకి తన రాజీనామాను చేస్తున్నట్లు బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పంజా విజయ్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ...చాలా రోజులుగా పార్టీలో కొంత సందిగ్గత నెలకొనడం భారతీయ జనతా పార్టీ ఏ సిద్ధాంతంలో వచ్చిందో వాటిని తుంగలో తొక్కిందని అయన ఆరోపించారు. బిజెపి నాయకులు వాళ్ళ వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడుకున్నారని,ఎన్నో ఆశయాలతో నరేంద్ర మోడీ నాయకత్వం పనిచేయాలని పార్టీలో చేరిన నుండి ఈరోజు వరకు ఎంతో మంది కార్యకర్తలు నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఎంపీ రెండు ఎలక్షన్లలో అలుపెరుగని పోరాటం చేసామన్నారు. భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం తెలంగాణలో బీసీలకు పెద్దపీట వేస్తామని నరేంద్ర మోడీ ఎన్నో సందర్భాలలో చెప్పారని ఈమధ్య జరిగిన పరిణామాలలో తెలంగాణకు కాబోయే చీఫ్ బీసీ అని చెప్పడం జరిగిందని,కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం రిజర్వేషన్ తో పాటు బీసీలకు పెద్దపీట వేయాలని భారతీయ జనతా పార్టీ సీరియస్ గా ప్రజల్లోకి తీసుకెళ్లడం జరిగిందన్నారు. జాతీయ నాయకత్వం తీసుకున్న నిర్ణయాలు గాని స్థానికంగా చూస్తున్న చర్చలు గాని బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని,ప్రతి కార్యకర్తలో కూడా కనిపిస్తున్నటువంటి నగ్న సత్యం అన్నారు.మొన్న రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేస్తే పార్టీ పెద్దలు పిలిచి సర్ది చెప్తా అనుకుంటే సర్ది చెప్పకపోగా ఒక బీసీ బిడ్డ రాజీనామా ఆమోదించడం అలాగే తెలంగాణకు బీసీ చీఫ్ ను ఆమోదించకపోవడం గతంలో రాష్ట్ర బీసీ చీఫ్ ను మార్చి అగ్రవర్ణాలకు ఇవ్వడం ఇవన్నీ చూస్తూ ఉంటే మనస్సు కలచి వేసిందని బాధ పెరిగిపోతుందన్నారు.అందరికీ సమన్యాయం అన్న బిజెపి పార్టీ సమన్యాయం చేయడంలో విఫలం అయ్యారని,పార్టీ సిద్ధాంతాన్ని తుంగలో తొక్కుతున్నారనే బాధ ఉందన్నారు.ఇప్పటికైనా జాతీయ రాష్ట్ర జిల్లా నాయకత్వం మారి ప్రజల గ్రౌండ్ లెవెల్ కార్యకర్తల అభిప్రాయాల మేరకు పనిచేసినట్లు ఉంటే పార్టీ బతుకుతుందని,లేకపోతే తెలంగాణలో సజీవ సమాధి అవుతుందనే ఉద్దేశంతో రాజీనామా లేఖను భారతీయ జనతా పార్టీ కార్యాలయానికి పంపించామని తెలిపారు. రానున్న రోజుల్లో తన కార్యచరణ విధివిధానాలను వెల్లడిస్తామని తెలిపారు.

## భూతగాదాలలో ఇద్దరినీ రిమాండ్ కు తరలింపు..




**నిజాంపేట,జూలై16(సూర్యరేఖ)** మండల పరిధిలోని నార్లపూర్ గ్రామానికి చెందిన పట్నంరాజు పట్నంఅశోక్,శ్రీశైలం,అను వ్యక్తులకు గత కొన్ని సంవత్సరాల నుండి భూమి విషయంలో గొడవలు జరుగుతున్నాయి. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు దారుడు రాజు తన భూమి వద్ద ట్రాక్టర్ తో దున్నిపిస్తుండగా,పట్నం అశోక్,శ్రీశైలం అను వ్యక్తులు భూమి గురించి జరుగుతున్న గొడవల విషయంలో కక్ష పెంచుకొని రాజును పారా,కట్టెలతో తో తలపై కొట్టి హత్య ప్రయత్నం చేయగా,అక్కడ ఉన్న కొందరు ఆపడం జరిగిందని పిర్యాదు రాగా కేసు నమోదు చేసి విచారణ అనంతరం ఫిర్యాదారుని హత్య ప్రయత్నం చేసిన అశోక్, శ్రీశైలంలను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపనైనది.ఎవరైనా క్రిమినల్ చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజేష్ తెలిపారు.

## మహంకాళి ఆలయప్రమాణ స్వీకార కార్యక్రమం,..

**సభ్యులచే ప్రమాణం చేయించిన ఇన్స్పెక్టర్ రంగారెడ్డి**



**రామాయంపేట,జూలై16 (సూర్యరేఖ)** రామాయంపేట ప్రసిద్ధి చెందిన అమ్మోరు గడ్డ అమ్మోరుగా వెలిసిన మహంకాళి దేవాలయ ఆలయ కమిటీని అధికారికంగా ప్రకటించిన అనంతరం ధర్మ కర్త సభ్యులను 12 మందిని గురువారం ఆలయ ప్రాంగణంలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా దేవాలయ ఇన్స్పెక్టర్ రంగారెడ్డిచే సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శితో పాటు కాంగ్రెస్ నాయకులు,పట్టణ కార్యకర్తలు,ఆలయ పూజారి, పురోహితులు సిబ్బంది,ఆలయ ధర్మకర్త పాండురంగాచారి,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న ఏపిఓకు రామకృష్ణాపూర్ ఎస్సై చిరు సత్కారం



**రామకృష్ణాపూర్,జులై16(సూర్య రేఖ)** ఇటీవల సురవరం ప్రతాపరెడ్డి యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం మండల ఈజిఎస్ ఎపివో రజియా సుల్తానాను రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ శాలువాతో ఘనంగా సన్మానించారు.బుధవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ. సామాజిక సేవ అనే అంశంపై ప్రజా సుల్తానా నిర్వహించిన పరిశోధనకు గాను తెలుగు యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పొందడం అభినందనీయమని అన్నారు.సమాజానికి ఆమె చేసిన కృషికి,ప్రతిభకు గుర్తింపుగా పలితం దక్కిందని అన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఏపీఓగా విధులు నిర్వహిస్తూ నిరుపేదలకు ఉపాధి కల్పించడమే కాకుండా వారి కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి డాక్టరేట్ సాధించడం గర్వకారణం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,హెూం గార్డులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి యూత్ ఫర్ సొసైటీ టీం సభ్యులు,కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సాయం



**మందమర్రి,జులై16(సూర్య రేఖ)** అసలే పేదరికం,ఆపై పక్షవాతం వచ్చి కుడి చేతి కాలు పడిపోవడంతో మంచానికి పరిమితమై దీనస్థితిలో ఉన్న నిరుపేద వ్యక్తికి యూత్ ఫర్ సొసైటీ టీం సభ్యులు,కాంగ్రెస్ నాయకులు సంఘటితమై వైద్య సేవల నిమిత్తం పదివేల ఆర్థిక సాయం అందించి అతనికి ఊరట కల్పించారు.నిరుపేద కుటుంబానికి చెందిన హనుమండ్ల శ్రీనివాస్ పట్టణంలోని 3వ జోన్ రామాలయం ఆలయ సమీపంలో నివాసముంటూ వృత్తి రీత్యా టైలరింగ్ పని చేస్తూ కుటుంబంతో జీవనం సాగిస్తున్న తరుణంలో కాలం పక్షవాతం రూపంలో కాటేసింది.పూర్తిగా మంచానికి పరిమితమై,వైద్య ఖర్చులకు హాస్పిటల్ కి వెళ్లలేని దుస్థితిలో ఉన్నాడని స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న యూత్ ఫర్ సొసైటీ టీం సభ్యులు ఆర్థిక సాయం చేయాలని సంకల్పించి పోగు చేసి రూ.5 వేల రూపాయలను సమకూర్చారు.అలాగే వీరి పరిస్థిని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మేము సైతం భాగస్వామ్యం అవుతామంటూ ఆర్థిక సాయం చేసేందుకు ముందుకు వచ్చి మరో ఐదు వేల రూపాయల సమకూర్చి మొత్తంగా పది వేల రూపాయలను బుధవారం బాధితునికి అందజేసి మానసికంగా కుంగిపోతున్న అతనికి కొండంత ధైర్యాన్ని కల్పించారు. ధాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించి నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలని సంస్థ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సొసైటీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్




**బెల్లంపల్లి,జూలై16 (సూర్యరేఖ)** తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ సొసైటీలో ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రివ్యూ మీటింగ్ లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్,జిల్లా శంకర్,రాంబాబు నాయక్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ లో ఉన్న సమస్యలపైన అలాగే అడ్మిషన్ల పైన ఆర్వోఆర్ పైన సమీక్ష సమావేశంలో జోనల్ ఆఫీసర్లతో జూమ్ మీటింగ్ ఎస్సి,ఎస్టీ కమిషనర్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ సెక్రెటరీ అలుగు వర్షినితో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రేమావతిపేట్ కాలనీవాసులకు అసౌకర్యంగా ఉన్న గోడ సమస్యకు పరిష్కారం

**చూపిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,జులై16(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రేమావతిపేట్ కాలనీవాసులకు అసౌకర్యంగా మారిన గోడ సమస్యకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ చొరవతో పరిష్కారం దొరికింది.ప్రేమావతిపేట్ కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు బోనాల ఉత్సవాల నేపథ్యంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా గోడను నిర్మించాలన్నారు.ప్రేమావతి పేట్ గ్రామస్థుల విన్నపంతో పెద్ద మనసు చేసుకొని యూనివర్సిటీ అధికారులతో మాట్లాడి బోనాల పండగకు రాకపోకలు కొనసాగించడానికి అడ్డుగా నిర్మించిన గోడను తొలగింపజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...బోనాల పండగకు ఆడపడుచులు బోనం ఎత్తుకొని పోవడానికి అడ్డుగా నిర్మించిన గోడను తొలగింపజేయడం జరిగిందన్నారు.ఈ సమస్యను సానుకూలంగా పరిష్కరించడానికి సహకారం అందించిన యూనివర్సిటీ విసి జానయ్య,రిజిస్ట్రార్ విద్యాసాగర్ లకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ జై రామ్ సంఘం ప్రేమావతిపేట్ గ్రామ అధ్యక్షులు గోల్కొండ రాజు కుమార్,ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం కార్యవర్గ సభ్యులు లేవి రాజ్,చంద్ర శేఖర్,ఆగపల్లి



నర్సింహా,సుమన్ సుభాష్ ఉపేందర్,మైలార్ దేవ్ పల్లి అధ్యక్షులు నత్తి ధనుంజయ్,అనిల్ కుమార్ గౌతమ్,నవీన్,కె. కృష్ణ రవి దేవేందర్ అక్షయ్ సురేందర్ డి.సన్నీ డి.కృష్ణ,బాబు,శ్రీను,రాజు,గడ్డం సతయ్య జనార్దన్ హరీష్ సునీల్ కుమార్ నరహరి నాని తదితరులు ఉన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

నిర్మాణ వ్యయం రూ.71కోట్లు.

సిసి రోడ్డు,రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం..

ప్రజలకు ప్రయాణ దూరం గణనీయంగా తగ్గుతుంది.

ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్







**రాజేంద్రనగర్,జులై16(సూర్యరేఖ)**నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషిచేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.నియోజకవర్గ పరిధిలో జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో రూ.71 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు,రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులను రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ పరిశీలించారు.పనుల పురోగతిని నాణ్యతను స్వయంగా పరిశీలించి,అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...ఈ సిసి రోడ్డు,రైల్వే బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే మైలార్‌దేవ్ పల్లి నుండి శాస్త్రిపురం వట్టేపల్లి వెళ్లే ప్రజలకు ప్రయాణ దూరం గణనీయంగా తగ్గుతుందన్నారు.ఇది నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమని ట్రాఫిక్ సమస్యలను తగ్గించి ప్రజలకు సులువైన వేగవంతమైన ప్రయాణాన్ని అందించడమే మా లక్ష్యంగా అభివర్ణించారు.ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వివరించారు. పనులను వేగవంతం చేయాలని,నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలోని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఈఈ శ్రీనివాస్,డిఈ కార్తీక్, రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్,ఈఈ నరేందర్,స్థానికులు నాయకులు సానెం జీవన్ గౌడ్,ధనంజయ, తదితరులు ఉన్నారు.

# ఆర్టీఏ చెక్ పోస్టుపై ఏసీబీ అధికారుల దాడులు




**కామారెడ్డి,జూలై16(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం జంగంపల్లి శివారులోని 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న ఆర్టీఏ చెక్ పోస్టుపై బుధవారం ఏసీబీ అధికారులు దాడులు చేశారు.బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు 9 గంటల పాటు అధికారులు చెక్ పోస్టులోని తిష్ట వేశారు.ఈ చెక్పోస్ట్ వద్ద రోడ్డు కిరువైపులా ఉన్న రెండు కౌంటర్ల వద్దకు ఎవరు బయట వ్యక్తులు రాకుండా కేవలం రోడ్డు పక్కన వాహనాలను ఆపి ధృవపత్రాలు క్యాష్ ఇచ్చేందుకు వచ్చే వాహనాల డ్రైవర్లను మాత్రమే లోపలికి అనుమతించి మిగతావారు లోపలికి రాకుండా పోలీసులను కాపాలాగా ఉంచారు.20 రోజుల క్రితం నిజామాబాద్ జిల్లాలో ఉన్న అన్ని చెక్పోస్టుల పై ఏసీబీ అధికారులు ఒకేసారి మెరుపు దాడులకు దిగారు.ఆ సమయంలో ఈ చెక్పోస్ట్ కు మినహాయింపు ఇచ్చారు.అయితే ఈ చెక్పోస్ట్ ద్వారా రోజు ఆదాయం లక్షల్లో ఉంటుందన్న ఆరోపణ నేపథ్యంలో స్పెషల్ గా ఒక చెక్పోస్ట్ పైనే దాడులు చేస్తున్న ప్రచారం ఇక్కడ చోటుచేసుకుంది.ఎవరైనా అధికారులు లంచం అడిగితే ఒకటి సున్నా ఆరు నాలుగు లేదా 94404461006 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ తెలిపారు.దాడుల అనంతరం సాయంత్రం చెక్పోస్ట్ వద్ద ఆయన మాట్లాడుతూ..వాహనాదారుల నుంచి చెక్ పోస్ట్ సిబ్బంది డబ్బులు అక్రమంగా వసూలు చేస్తున్న సమయంలో తాము రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నామని తెలిపారు.తాము రైడ్ చేస్తున్న సమయంలో విధుల్లో ఉన్న అసిస్టెంట్ ఎంవీఐ శ్యామ్ వద్ద రూ.16 వేల రూపాయలు ప్రైవేట్ వ్యక్తి వద్ద రూ.9 వేల రూపాయలు కార్యాలయంలో రూ.4 వేలు డ్రైవర్ ఇచ్చి వెళ్లిన మామూళ్లు రూ.23 వేలతో కలిపి మొత్తం రూ.52 వేల నగదుతో పాటు వారి మొబైల్స్ ను సీజ్ చేయడం జరిగిందని వివరించారు.ఉన్నత అధికారులకు నివేదిక తయారుచేసి పంపిస్తామని ఆయన వివరించారు.కాగా అధికారులు రైడ్ చేస్తున్న సమయంలో వాహనాదారులు చెక్పోస్ట్ కౌంటర్ల వద్దకు వచ్చి డబ్బులు ఇచ్చి వెళ్తుండగా అక్కడ ఉన్న అధికారులు ఎప్పుడూ ఈ విధంగానే మామూలు ఇచ్చి వెళ్తారా అంటూ డ్రైవర్లను అడిగి తెలుసుకున్నారు.ఈ రహదారిపై రెగ్యులర్గా వెళుతుంటామని వాహన సరకు సంబంధించి ధృవపత్రాలు చూపించి అన్ని కరెక్ట్ గా ఉన్నా మామూలు మాత్రం ఇవ్వకుండా వెళ్లడం తప్పదని డ్రైవర్ తెలిపారు.ఈ చెక్ పోస్టుపై 12 సంవత్సరాల గ్యాప్ తర్వాత ఏసీబీ రైడ్ చేయడం కామారెడ్డి జిల్లాలో కలకలం లేపింది.

## హైబ్రిడ్ వరి విత్తనోత్పత్తి పరిశోధన ఆవిష్కరణలకి మూడు దేశాల పేటెంట్లు దక్కాయి..

**పిజెటిఏయు పరిశోధన సంచాలకులు డాక్టర్ మరాఠి బలరాం..**



**రాజేంద్రనగర్,జూలై16(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనా సంచాలకులు డాక్టర్ మరాఠి బలరాంకి హైబ్రిడ్ వరి పరిశోధనలో జరిపిన ఆవిష్కరణలకు గాను తాజాగా ఫిలిఫైన్స్ ప్రభుత్వ పేటెంట్ మంజూరైంది.ఇప్పటికే ఇదే అంశానికి సంబంధించి ఆయనకు అమెరికా,భారతదేశాల పేటెంట్ హక్కులు లభించాయి.ఫిలిప్పైన్స్ లోని అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థలో చేసిన పరిశోధనలకు గాను ఈ పేటెంట్ దక్కింది.2036 జూన్ 5వ తేదీ వరకు ఈ పేటెంట్ చెల్లుబాటు అవుతుంది.ఈ ఆవిష్కరణ ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు హైబ్రిడ్ వరి విత్తనాల ఉత్పత్తి పెంచడానికి వీలు ఏర్పడుతుంది.తద్వారా హైబ్రిడ్ వరి విత్తనాలు రైతులకి తక్కువ ధరలకే లభిస్తాయి. దానివల్ల ఎక్కువ విస్తీర్ణంలో హైబ్రిడ్ వరి సాగు చేయడానికి అవకాశం ఏర్పడుతుందని డాక్టర్ మరాఠి బలరాం వివరించారు.ఈ పేటెంట్ సాధించినందుకు పిజెటీఏయు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య మరాఠి బలరాంని అభినందించారు.

## తొట్టెల ఊరేగింపుకు అరుణ్ పటేల్ కు ఆహ్వానం



**ఉప్పల్,జూలై16(సూర్య రేఖ):** హబ్సిగూడ డివిజన్ రామంతాపూర్ కామాక్షిపురం కమిటీ హాల్ దగ్గర తొట్టెల ఊరేగింపు ఈ నెల 21 వ తేదీన సోమవారం సాయంత్రం 6 గంటలకు ఉండనుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ హాజరు కావాలని కమిటీ ఆహ్వానించింది.ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం తొట్టెల ఊరేగింపు కంపెనీ విజ్ఞప్తి చేసింది.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తు పాఠశాలల విద్యతోనే సాధ్యం...

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**



**కొల్చారం,జులై16(సూర్య రేఖ):** మెదక్ జిల్లా కొల్చారం మండలం దేశ్య తండా ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి పాఠశాలకు రాని విద్యార్థుల గురించి ఉపాధ్యాయులను అడిగి ఆరా తీశారు.వరుసగా రెండు,మూడు రోజులుగా పాఠశాలలకు రాని విద్యార్థుల ఇంటింటికి తిరిగి పాఠశాలకు విద్యార్థులను ఎందుకు పంపడం లేదని విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గరకు వెళ్ళి వివరాలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాలకు ఒక్కరోజు డుమ్మా కొట్టకుండా ప్రతిరోజు విద్యార్థులు పాఠశాలకు రావాలని సూచించారు.ప్రతిరోజు పాఠశాలకు పంపించే బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు.పాఠశాల ప్రారంభమై నెల రోజులు గడిచిందన్నారు.ఏ ఒక్కరోజు కూడా విద్యార్థులు ఆబ్సెంట్ లేకుండా చూడాలన్నారు.ప్రభుత్వం పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు. అనుభవజ్ఞులైన టీచర్లు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారన్నారు.వ్యవసాయ పనులను, పండుగలను ఏ ఇతర పనుల కారణంగా పిల్లలను తీసుకువెళ్లద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.విద్యార్థుల బంగారు భవిష్యత్తు స్కూల్ పైనే ఆధారపడి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు నుండి పాల వరకు అంతాకల్తీ





**కామారెడ్డి,జూలై16(సూర్య రేఖ)** కల్తీ ఈ పదం చదవటానికి రాయటానికి రెండు అక్షరాలు మాత్రమే.కాని మనిషి ప్రాణాలు తీసే అతి భయంకరమైనది.హైదరాబాద్ నుండి మొదలు కొని ఆదిలాబాద్ వరకు అన్నట్టు ప్రతీది కల్తీమయం అయిందా అంటే అవుననే అనిపిస్తుంది. హైదరాబాద్ కల్తీ కల్లు సంగతి తెలిసిందే అలాగే కల్తీ పాల సంగతి తెలిసిందే.ఇప్పుడు వంట నూనే పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో కామారెడ్డి జిల్లా ప్రాంతంలో చెరుకుపంట అధికంగా పండించేవారు.కాలక్రమేణ ఈ ప్రాంతంలో చక్కెర ఫ్యాక్టరీ ఏర్పాటు చేయటం,బెల్లం తయారీపై అప్రకటిత నిషేధం తద్వారా రైతులు పెద్ద మొత్తంలో చెరకు పంట పండించడం మానేయటం జరిగింది.ఇప్పుడు వంట నూనేపై ప్రజల్లో చర్చ మొదలైంది.చిన్నపిల్లలు త్రాగే పాలు కల్తీ జరుగుతున్న ఈ రోజుల్లో ప్రతీ హెూటల్లో,ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లలో వాడే వంట నూనె కల్తీ కాకుండా ఉంటుందా అని ప్రజలు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.కామారెడ్డి జిల్లాలో రెండు,మూడు వంట నూనె తయారీ ఫ్యాక్టరీలు ఉండటం ఎప్పుడు కూడా ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ చేసినట్లు పత్రికల్లో వార్తలు రాకపోవటమే ప్రజలు అనుమానించటానికి ప్రధాన కారణం అంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని,కల్తీ కల్లు గురైనట్లు ప్రజలు కల్తీ నూనె భారీన పడక ముందే అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.జిల్లాలో పండ్లు కూడా కల్తీ చేసి విక్రయిస్తున్నారు.

# ఘనంగా ఆషాఢమాస గోరింటాకు ఉత్సవాలు

**గోరింటాకు పెట్టుకోవడం అనేది స్త్రీ సౌభాగ్యానికి, ఐశ్వర్యానికి చిహ్నం..**
**గోరింటాకులో బోలెడు ఔషధ గుణాలు దాగి ఉన్నాయి..**
**జనహిత వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ కొమిరెడ్డి ఉమామహేశ్వరిరెడ్డి**



**రాజేంద్రనగర్,జూలై 16(సూర్యరేఖ)** గోరింటాకు పెట్టుకోవడం అలంకారం మాత్రమే కాదని, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని జనహిత వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ కొమిరెడ్డి ఉమామహేశ్వరి రెడ్డి అన్నారు. బుధవారం అత్తాపూర్ డివిజన్ పరిధిలోని న్యూఫ్రెండ్స్ కాలనీలో మహిళలు సామూహిక గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆషాడ మాసం పురస్కరించుకొని గోరింటాకుతో మహిళలు సందడి చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమామహేశ్వరిరెడ్డి మాట్లాడుతూ...గోరింటాకు పెట్టుకోవడం అనేది స్త్రీ సౌభాగ్యానికి,ఐశ్వర్యానికి చిహ్నంగా భావిస్తామన్నారు. ముఖ్యంగా వివాహిత మహిళలు తమ వైవాహిక జీవితం సంతోషంగా ఉండాలని కోరుకుంటూ గోరింటాకు పెట్టుకుంటారని తెలిపారు.గోరింటాకులో బోలెడు ఔషధ గుణాలు దాగి ఉన్నాయని పేర్కొన్నారు.గోరింటాకు చర్మ వ్యాధుల నుంచి రక్షిస్తుందని ఒంట్లోని వేడిని తగ్గిస్తుందన్నారు. గోరింటాకు అనేది సాంప్రదాయకంగా,సౌందర్య సాధనంగా,అలాగే ఆరోగ్యపరంగా అనేక ఉపయోగాలు కలిగి ఉందన్నారు.ఆషాడ మాసంలో గోరింటాకు అలంకరణ తెలుగు వారి సంప్రదాయమని పలువురు మహిళలు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారిని స్వాతి,జిల్లా బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి మేకల వనిత దామోదర్ రెడ్డి,మహిళలు పాల్గొన్నారు.

## గవర్నర్ చే డాక్టరేట్ అందుకున్న డాక్టర్ బాలు



**కామారెడ్డి,జూలై16(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలంగాణ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన 2వ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మచే అర్థశాస్త్రంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీనీ తెలంగాణ యూనివర్సిటీలో అందుకోవడం జరిగింది.రక్తదానంలో చేసిన సేవలకు గాను గతంలో తమిళి సై సౌందర్య రాజన్ చే ఒక బంగారు,రెండు వెండి పథకాలను కూడా అందుకోవడం జరిగింది.అర్థశాస్త్రంలో డాక్టరేట్ సాధించడానికి సహకరించిన వైస్ ఛాన్సలర్ యాదగిరిరావు,రిజిస్టర్ యాదగిరి,సూపర్వైజర్,అసోసియేట్ ప్రొఫెసర్ పాత నాగరాజు,ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి,సహాయ ఆచార్యులు డాక్టర్ పున్నయ్య,డాక్టర్ సంపత్,డాక్టర్ స్వప్న,డాక్టర్ దత్తహరి,డాక్టర్ శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు మంత్రి వివేక్ వెంకటస్వామి పర్యటన

**- కొత్త రేషన్ కార్డులు,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ....**



**కొల్చారం,జులై16(సూర్య రేఖ):** గురువారం నర్సాపూర్ పట్టణంలో మంత్రి వివేక్ వెంకటస్వామి పర్యటించనున్నారు.అందులో భాగంగా సాయి కృష్ణ గార్డెన్ లో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గానికి మంజూరైన కొత్త రేషన్ కార్డులను,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా అందించడం జరుగుతుందని కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ తెలిపారు.కావున కొల్చారం మండలంలోని కొత్త రేషన్ కార్డు,కళ్యాణలక్ష్మి లబ్ధిదారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## క్షేత్ర ప్రదర్శన ద్వారా రైతులకు అవగాహన కార్యక్రమం

**-కేవీకే సైంటిస్ట్ రవికుమార్...**



**కొల్చారం,జులై16(సూర్య రేఖ):** కొల్చారం మండలంలోని రంగంపేట గ్రామంలో మంగళవారం రైతు కృష్ణ పొలంలో పిఎస్బి పాస్ఫరస్ సాల్వలైజ్డ్ బ్యాక్టీరియా ఉపయోగించే విధానం,దాని లాభాలపై కేవీకే సైంటిస్ట్ రవికుమార్ ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్ గౌడ్,రైతుల సమక్షంలో రైతులకు క్షేత్ర ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు.రైతులు అధికంగా ఉపయోగిస్తున్న భస్వరపు ఎరువుల వలన నేలలో బాస్వారపు నిలువలు అధిక మోతాదులో ఉన్నట్టు గమనించడం జరిగిందనీ,ఈ విధంగా నెలలో భాస్వరపు నిలువలు పెరిగినప్పుడు మొక్కకు కావలసిన సూక్ష్మ పోషకాలు అనగా జింకు బోరాన్ మెగ్నీషియం వంటి సూక్ష్మ పోషకాలు మొక్కకు అందకుండా మొక్క ఎదుగుదల లోపించడం జరుగుతుందన్నారు. అలాగే నేల పైపొర గట్టిగా ఏర్పడటం జరుగుతుంది కావున రైతులు ఈ పిఎస్బి పాస్వరస్ సాల్యైజేడ్ బ్యాక్టీరియా ఒక లీటరు రూ.180 లకు మార్కెట్లో దొరుకుతుంది.కృషి విజ్ఞాన కేంద్రం తునికిలో కూడా అందుబాటులో ఉందని రైతులు తప్పకుండా ఈపిఎస్ బిని ఉపయోగించి నేలలో మొక్కకు అందని రూపంలో స్థిరంగా ఉన్న భాస్వరాన్ని మొక్కలకు అందే విధంగా చేయవచ్చని అలాగే భాస్వరం ఎరువుపై పెట్టే ఖర్చును తర్వాత పంటకి భాస్కర్ తగ్గించడం వల్లఖర్చు తగ్గించుకోవచ్చని భాస్వరం విలువలు తగ్గడం వల్లనే లాగుల్లబడటం జరుగుతుంది.నీరు బాగా నేల అడుగు పొరోల్లోకి ఇన్కడం జరుగుతుందని అలాగే సూక్ష్మ పోషకాలు కూడా మొక్కకు కావలసి నంత అందడం జరుగుతుంది.కావున రైతులందరూ ఈపిఎస్ బి వినియోగించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎం. శ్రీనివాస్ యాదవ్ నియామకం



**రాజేంద్రనగర్,జూలై 16 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులుగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కొనసాగుతున్న మజ్జిగ శ్రీనివాస్ యాదవ్ ను ఎంపిక చేశారు.ఆల్ యూనివర్సిటీస్ అధ్యక్షుడిగా ప్రస్తుతం కొనసాగుతున్న జ్ఞానేశ్వర్ వ్యక్తిగత కారణాల వల్ల ఆ పదవి నుంచి తప్పుకోవడంతో ఆయన స్థానంలో శ్రీనివాస్ యాదవ్ ను అధ్యక్షునిగా నియమించారు. ఈ సందర్భంగా ఎం.శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ. తనను ఆల్ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు.

## గాంధారి మైసమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన సీఐ శశిదర్ రెడ్డి



**రామకృష్ణాపూర్,జులై16(సూర్య రేఖ)** బొక్కలగుట్ట వద్ద గల గాంధారి మైసమ్మ దేవాలయంలో ఈ నెల 20 వ తేదీ నుంచి జరిగే బోనాల జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మందమర్రి సీఐ శశిదర్ రెడ్డి,క్యాతన్ పల్లి మున్సిపాలిటి కమిషనర్ గద్దె రాజులు జాతర ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు కమీషనర్,ఆలయ కమిటీ సభ్యులతో సిఐ చర్చించారు.జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని,అమ్మవారి దర్శనం కోసం జాతరకు వాహనాలలో వచ్చే భక్తులు వారి వాహనాలను నిర్దేశించిన ప్రదేశాలలో నిలిపే పార్కింగ్ ఏరియాలను పరిశీలించి స్థానిక ఎస్సై జి రాజశేఖర్ కు తగు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్,హెడ్ కానిస్టేబుళ్ల సత్తయ్య,జంగు,ఓంకార్,అఖిల్,ఆలయ నిర్వహణ అధికారి,ఆలయ ప్రధాన కమిటీ సభ్యులు సత్తయ్య,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేసింది కమ్యూనిటీ బోరు ?

**ట్యాంకర్ ద్వారా నీటి విక్రయం**

**కామారెడ్డి,జూలై16(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఓ వార్డులో 20 మంది కలిసి కమ్యూనిటీ బోరు వేసుకున్నారు కానీ ఇంటింటికి మాత్రం పైప్ లైన్ వేసుకోలేదు.ఇదే అదనుగా భావించి కొందరు వ్యక్తులు కమిటీ బోరు ద్వారా వాటర్ ట్యాంకర్ లోకి నీరు నింపుకొని అమ్ముకుంటున్నారు.ఇలా రోజు 15 నుండి 20 ట్యాంకర్లు ఈ కమ్యూనిటీ బోరు ద్వారా తీసుకెళ్లి నీటిని అమ్ముకుంటున్నారు.వీరిని ప్రశ్నించే వారే లేరు ఇలాగైతే కాలనీలో మా బోరు పరిస్థితిని కాలనీవాసులు వాపోతున్నారు.ఇప్పటికే వర్షాలు పడక తమ బోరు ఎండిపోయాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కమ్యూనిటీ వారు స్పందించి ఇంటింటికి పైప్లైన్ వేసుకొని కమ్యూనిటీ బోర్ ద్వారా నీటిని సరఫరా చేసుకోవాలని కాలనీ వాసులు పేర్కొన్నారు.



# బీజేపీకి రాజీనామా చేసిన పంజా విజయ్ కుమార్

**రాజీనామా చేస్తే బిజెపికి ఒరిగేది ఏమీ లేదని స్పష్టీకరణ..**



**రామాయంపేట,జులై16(సూర్య రేఖ)** భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసిన నిజాంపేట మండలం మాజీ జెడ్పిటిసి సభ్యుడు పంజా విజయ్ కుమార్ మాట్లాడుతున్న మాటలు వింటుంటే సిగ్గుగా ఉందని జిల్లా జనరల్ సెక్రటరీ చిన్న మైన శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..భారతీయ జనతా పార్టీ ఆయన బీసీ కాబట్టే మెదక్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయం కూడా ఆయన మర్చిపోయినట్టున్నారన్నారు. నీవు ఇష్టం వచ్చినట్టు భారతీయ జనతా పార్టీని గానీ మా నాయకత్వాన్ని గాని మాట్లాడితే ఖబర్దార్,నీలాంటి వారు ఏం మాట్లాడినా తలకాయ లేనోడు మాట్లాడినట్టు ఉందని రామాయంపేట పట్టణ బిజెపి నాయకులు తీవ్రంగా ఆరోపించారు. భారతీయ జనతా పార్టీని ప్రశ్నించే హక్కు ఆయనకు ఎక్కడుందని ఆయన స్థాయి ఎక్కడన్నా ఏ స్థాయి విషయాలు మాట్లాడుతున్నారు. రాజాసింగ్ పైన రాష్ట్ర నాయకత్వం జాతీయ నాయకత్వం ఆయన తప్పు చేసిండు ఆయన తప్పు చేసినందుకు క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నామని ఏ రోజు చెప్పలేదు కేవలం ఆయన రాజనామా చేసిండు కాబట్టి తక్షణ కర్తవ్యంగా ఆమోదించిందన్నారు. రాజాసింగ్ భారతీయ జనతా పార్టీ కార్యకర్త హిందూ పక్షపాతి రాజాసింగ్ బతికున్నంత కాలం కూడా హిందువుల పక్షాన పోరాడే నాయకుడు నీ లెక్క ఊసరవెల్లిలా బీఆర్ఎస్ పార్టీ,బిజెపి పార్టీ,కాంగ్రెస్ పార్టీ మీరు ఎంతకు అమ్ముడు పోయినరో కాంగ్రెస్ కు చెప్పాల్సిన,ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రోజుకొక పార్టీ మారే నీలాంటి పనికిమాలిన వ్యక్తులు భారతీయ జనతా పార్టీ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,రామాయంపేట మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్,పట్టణ అధ్యక్షులు అవినాష్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్,మండల ప్రధాన కార్యదర్శి నరేష్ శ్రీకాంత్ కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ యువ ఉపాధ్యక్షులు స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంపల్లి శంకర్ కు గవర్నర్ చే డాక్టరేట్ పట్టా ప్రదానం

**తెలంగాణ విశ్వవిద్యాలయం నుంచి అందజేత..**
**కామర్స్ విభాగం నుంచి అందుకున్నట్లు వెల్లడి..**
**అంచెలంచెలుగా ఎదిగి అత్యున్నత డిగ్రీ పట్టా..**
**ప్రస్తుతం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎఫ్ఏసీ ప్రిన్సిపాల్ గా విధులు..**

**బెల్లంపల్లి,జులై16(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎఫ్ఏసి,కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కాంపల్లి శంకర్ బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రథమ పౌరులు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా కామర్స్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లిలో గల తెలంగాణ విశ్వవిద్యాలయం నిర్వహించిన రెండవ కాన్వకేషన్ కార్యక్రమంలో ఆయన ఈ ఘనత సాధించారు. 2006లో ప్రారంభమైన తెలంగాణ విశ్వవిద్యాలయంలో మొట్టమొదటి బ్యాచ్ లో ఎంకామ్ ఈ కామర్స్ చదివి పీజీ పట్టా అందుకున్న ఆయన పీహెచ్డీ రెండవ బ్యాచ్ లో కామర్స్ విభాగంలో మొట్టమొదటి ర్యాంక్ సాధించి పరిశోధన ప్రారంభించారు. నిర్ణీత కాలంలో పరిశోధన పూర్తి చేసి కామర్స్ విభాగం నుంచి డాక్టరేట్ పొందారు. దీనికి సంబంధించి కాన్వకేషన్ పట్టాను బుధవారం గవర్నర్ చేతుల మీదుగా సగౌరవంగా అతిరథ మహారథుల సమక్షంలో అందుకున్నారు. విద్యార్థి స్థాయి నుంచే అంచెలంచెలుగా ఎదిగి. బెల్లంపల్లి ప్రాంతంలో కాంపల్లి శంకర్ అనే పేరు చాలామందికి తెలుసు. దీని వెనక ఆయన మానవత్వం. సేవాతత్వం. విద్యాతత్వం దాగి ఉన్నాయి. సాటి మనిషికి సాయం చేసే గుణంతోపాటు అడగని వారికి కూడా సేవ చేసే ఆలోచన..అత్యున్నత చదువులు చదవాలనే కుతూహలం ఆయనను ప్రత్యేకమైన వ్యక్తిగా నిలుపుతుంది. అలాంటి ఆయన విద్యార్థి దశ నుంచి చదువులో చురుకుగా ముందుకు కదిలారు. డిగ్రీ వరకు బెల్లంపల్లిలోనే చదివిన ఆయన పీజీ,పీహెచ్డీ తెలంగాణ విశ్వవిద్యాలయంలో అభ్యసించారు. ఇవేకాక బీఈడీ,బీపీఈడీ,ఎంఏ ఇంగ్లీష్,పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లమా జ్యోతిర్ వాస్తు వంటి కోర్సులు కూడా చదివారు. ఇప్పుడు తెలంగాణ విశ్వవిద్యాలయం నుంచి కామర్స్ డాక్టరేట్ పట్టాను సాక్షాత్తు గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. కాగా,2008లో ఉట్నూరులో డిగ్రీ లెక్చరర్ గా ఉద్యోగపర్వం ప్రారంభించి 2013 నుంచి చెన్నూరులో,2018 నుంచి బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకునిగా కొనసాగుతూ 2023లో అసిస్టెంట్ ప్రొఫెసర్ అయి 2024 ఆగస్టులో ప్రిన్సిపాల్ ఎఫెఏసీ అయ్యారు. సరికొత్త అంశంపై పరిశోధనకు పట్టం తెలంగాణ విశ్వవిద్యాలయంలో కామర్స్ పీహెచ్డీ సెలక్షన్ పరీక్షల్లో యూనివర్సిటీ మొదటి ర్యాంకు సాధించి...పేద ప్రజల ఆర్థిక అవసరాల కోసం కేంద్ర ప్రభుత్వంలో ప్రధానమంత్రి ఏర్పాటు చేసిన 'ముద్ర' అనే విషయంపై కామర్స్ లో "పర్ఫామెన్స్ ఎనాలసిస్ ఆఫ్ ముద్ర..ఏ స్టడీ ఆన్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ టు ఎంఎస్ ఎంఇస్" అనే పరిశోధన పూర్తిచేసి ప్రొఫెసర్ మాదారపు యాదగిరి పర్యవేక్షణలో పీహెచ్డీ పూర్తి చేయడం జరిగింది. ప్రొఫెసర్ గోపిశెట్టి రాంబాబు సహాయ సహకారాలు అందించడం జరిగింది.

**వృత్తి జీవితం ,సేవే మార్గం..**

డాక్టర్ కాంపల్లి శంకర్ ప్రస్తుతం తాను డిగ్రీ చదువుకున్న బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకే ఫుల్ అడిషనల్ చార్జెస్ ప్రిన్సిపాల్ గా వ్యవహరిస్తున్నారు. ఇక విద్యా రంగంలో నిత్యం తలమునకలై ఉంటూనే అటు వ్యక్తిగతంగా సేవా మార్గంలో పయనిస్తున్నారు. షిరిడి సాయి బోధనలు బాయిజమ్మ సేవా మార్గంలో ఐదేళ్ల క్రితమే బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ పెట్టి మానవసేవే మాధవసేవ అనే సంకల్పంతో పేద ప్రజలకు నిత్య అన్నదానం మరియు ప్రతి మంగళవారం బెల్లంపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో గర్భిణులు బాలింతలు రోగులకు డయాలసిస్ పేషంట్లకు అన్నదానం చేస్తున్నారు. వివిధ ప్రత్యేక సందర్భాలను పురస్కరించుకొని మారుమూల గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు. అన్నదానంతో పాటు దుప్పట్ల పంపిణీ,స్వెటర్ల పంపిణీ,విద్యా సేవలు చేయడంతో పాటు తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో వీలైనంతవరకు ఆయా ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నారు. ఇట్లా డాక్టర్ కాంపల్లి శంకర్ విద్యారంగంలో ఎటు సేవా రంగంలో అహర్నిశలు శ్రమిస్తూ పలువురి ప్రశంసలు పొందుతున్నారు. కాగా డాక్టరేట్ పట్టాను గవర్నర్ చేతుల మీదుగా డాక్టర్ కాంపల్లి శంకర్ అందుకోవడం పై ఆయన బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు,కళాశాల సహఉద్యోగులు,వర్సిటీ ప్రొఫెసర్లు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.



**ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు..**

జీవితంలో ఎన్నో సాధించి ఇప్పుడు అత్యంత విలువైన డాక్టరేట్ పట్టా పొందిన డాక్టర్ కాంపల్లి శంకర్ తన జీవిత ప్రతి మజిలీలో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. కుటుంబ సభ్యులు భార్య రాజేశ్వరి జేరిపోతుల,కుమార్తెలు త్రవిద్య, శ్రవిద్య,కుమారుడు త్రయాక్షర్, అమ్మానాన్నలు మల్లమ్మ,ఎల్లయ్యలకు మరియు గురువులు రమ, బోస్,శ్రీనివాసరావు,మధుకర్,దీన సుజనార వీందర్,దాసారపు ఎల్లయ్య, కోటేశ్వర రావు ఓల్లాల రజినీకాంత్,బండి ప్రసాద్, కుమ్మరి పర్వతాలు సత్తయ్య,సోమయ్య, దివాకరాచారి మేడ తిరుపతి మహాత్మ సంతోష్, ప్రొఫెసర్ మాదారపు యాదగిరి ప్రొఫెసర్ గోపిశెట్టి రాంబాబు,గందె శ్రీనివాస్ మాసం రాములు, అన్నదమ్ములకు మిత్రులకు విద్యార్థినీ విద్యార్థులు తదితరులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## భవానినగర్ బాక్స్ డ్రైన్ సమస్యను పరిష్కరించండి..

**కాప్రా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్ కి వినతి పత్రం అందజేత..**
**నెమలి అనిల్ కుమార్**

**ఉప్పల్,జూలై16(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ భవానినగర్ కాలనీలో ఇటీవలే నిర్వహించిన "బస్తీ బాట" కార్యక్రమంలో భాగంగా వచ్చిన సమస్యల్లో ప్రధానంగా ఉన్న బాక్స్ డ్రైన్ నిర్మాణం కోసం గత ప్రభుత్వంలో సుమారు రూ.73 లక్షలు మంజూరు అయినట్లు రెండు సంవత్సరాల క్రితం గత ప్రభుత్వ నాయకులు,అధికారుల సమక్షంలో 10-08-2023 శిలాఫలకం కూడా ఏర్పాటు చేసి బాక్స్ డ్రైన్ పనుల ప్రారంభోత్సవం చేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఒక్క రూపాయి పని కూడా జరగలేదని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఈ.ఈ.నాగేందర్ కి వివరించారు,ఈ సందర్భంగా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు అతిత్వరలో పనులను ప్రారంభించి బాక్స్ డ్రైన్ సమస్యని పరిష్కరించాలని కోరుతూ ఈ.ఈ. నాగేందర్ కి వినతి పత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి వి.శ్రీనివాస్,భవానినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నిర్మల దేవి,మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంగవీటి ప్రిన్కు,శ్రవణ్ గౌడ్,లు తదితరులు పాల్గొన్నారు.

## సొంతంగా అభ్యర్థిత్వాన్ని ప్రకటించుకొని నాయకులను అయోమయంలో నెట్టకూడదు..

**అది బీజేపీ సంస్కృతి కాదు,అలాంటి వారిపై పార్టీ చర్యలు తీసుకోవాలి..**
**పాండు యాదవ్.**



**నాంపల్లి,హైద్రాబాద్, జూలై16(సూర్యరేఖ)** భారతీయ జనతాపార్టీ నియమ నిబంధనలకు వ్యతిరేఖంగా ఎవ్వరు సొంతంగా అభ్యర్థిత్వాన్ని ప్రకటించుకొని నాయకులను కార్యకర్తలను అయోమయంలో నెట్టకూడదని బీజేపీ గోల్కొండ జిల్లా మాజీ అధ్యక్షులు పాండుయాదవ్ హితబోధ చేసారు. ఈ సందర్భంగా పాండు యాదవ్ మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ప్రముఖ న్యాయవాది,ఏబీవీపీ సీనియర్ నాయకుడు,మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్ రావు ఎంపికైనా తరువాత 12వ తేదీన గోషామహల్ నియోజకవర్గంలో నిర్వహించిన అభినందన సభలో ఆయన మాటాడుతూ...గోషామహల్ నాయకులను కార్యకర్తల కృషితో నియోజకవర్గంలో బీజేపీ బలోపేతమైనది,హైదరాబాద్ పార్లమెంట్ నాయకులకు అండగా ఉంటానని హామీఇవ్వడం జరిగిందని తెలిపారు. దాంతో కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,పార్టీ,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు రేటింపు ఉత్సాహంతో పని చేయడం జరిగుతుందని పాండుయాదవ్ అన్నారు. ఈ క్రమంలో గతంలో బీజేపీ పక్షాన హైదరాబాద్ పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేసిన మాధవీలత తాను హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ ఇంఛార్జినని,రానున్న ఎన్నికల్లో గోషామహల్ నియోజ తొలగించాలని పాండు యాదవ్ పార్టీ అధిష్టాన్ని కోరారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి..

**బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జ్ ముకేశ్**



**బెల్లంపల్లి,జూలై16(సూర్యరేఖ)** విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జ్ ముకేశ్ అన్నారు. దేవపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జ్ ముకేశ్ ఆధ్వర్యంలో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం ఈ సందర్భంగా జడ్జి పాల్గొని మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న పలు విషయాల పట్ల విద్యార్థులు అవగాహనతో ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ ఉన్నత స్థాయికి ఎదగడానికి సోపానమని అన్నారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని అన్నారు. సమస్యలను న్యాయపరంగా ఏవిధంగా ఎదుర్కొవాలో తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు విద్యలో రాణించి సమాజం పట్ల బాధ్యతగా వ్యవహ రించాలన్నారు. ఇందులో విద్యార్థుల సందేహాలకు సమాధానం ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ శ్రీమల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి రూ.40 లక్షల నిధులు మంజూరు..

**సహకరించిన మందుముల పరమేశ్వర్‌రెడ్డి**

**ఉప్పల్,జూలై16(సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వం రామంతాపూర్‌లోని శ్రీమల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి ఏకంగా రూ.40 లక్షల నిధులను మంజూరు చేసింది. అందుకు సంబంధించిన ఆలయాల పునరుద్ధరణకు నిధులతో పాటు పరిపాలన అనుమతులు సైతం మంజూరు అయ్యాయి. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆలయ నిర్మాణ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి,దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ,ల దృష్టికి తీసుకెళ్లారు. వారిద్దరి ఆమోదంతో ఆలయానికి రూ.40 లక్షల నిధులను రాబట్టారు. రామంతాపూర్‌లోని శ్రీమల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణం/పునరుద్ధరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధుల మంజూరు పత్రాన్ని పరమేశ్వర్‌రెడ్డి బుధవారం ఆలయ నిర్వాహకులకు అందచేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి కొండా సురేఖ,మందుముల పరమేశ్వర్‌రెడ్డి,లకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ మల్లికార్జునస్వామి ఆలయ ఈఓ. సురేందర్,దేవాలయ ఛైర్మెన్ నామ్ రాజీరెడ్డి, దేవాలయ ప్రధాన అర్చకులు శేఖర్ బాబు శర్మ,సతీష్ గౌడ్, జంగయ్య,శోభ,లింగంపల్లి రామకృష్ణ ,యాదగిరి బాబురావు పాల్గొన్నారు.

# నారపల్లి కారిడార్ పనులు దసరా వరకు పూర్తి చేస్తాం





**ఉప్పల్ ఫ్లైఓవర్ పై ప్రత్యేక శ్రద్ధ..**
**ఆర్థిక వనరులతో ఫ్లైఓవర్ నిర్మాణంలో ఆలస్యం..**
**తమ ప్రభుత్వ హయాంలో శరవేగంగా ఉప్పల్ ఫ్లైఓవర్ పనులు**
**రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**ఉప్పల్,జూలై16(సూర్యరేఖ)** ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పేనులు శరవేగంగా జరుగుతున్నాయని దసరా నాటికి పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.బుధవారం ప్రభుత్వం బీర్ల ఐలయ్య ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,లతో కలిసి ఫ్లైఓవర్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. యాదగిరిగుట్ట భువనగిరి,వరంగల్ హైవేపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఫ్లైఓవర్ పనులు ఆర్థిక వనరులు,ఇతర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు.తమ ప్రభుత్వం రాగానే ఫ్లైఓవర్ పై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర మంత్రి నితిన్ ఘట్కారితో సైతం చర్చలు జరిపి పనుల్లో వేగం పెంచామన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మొన్నటి వరకు పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ ను సైతం మార్చి కొత్తవారికి పనులు అప్పగించామని



ప్రత్యేక శ్రద్ధతో పనుల్లో వేగాన్ని పెంచి పరిత గతిన పూర్తి చేస్తామన్నారు.నగరంలో పివి ఎక్స్ప్రెస్ హైవే తర్వాత అతిపెద్ద ఫ్లైఓవర్ గా పేరున్న ఉప్పల్ ఫ్లైఓవర్ అన్నారు.వచ్చే దసరా నాటికి ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్అండ్ బిఎస్. ఈ.ధర్మారెడ్డి ఈ.ఈ. రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్ అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

**ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి..**
**చిల్కానగర్ డివిజన్ లో రూ.59 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..**
**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,జూలై 16(సూర్యరేఖ)** అభివృద్ధి విషయంలో ఉప్పల్ నియోజక వర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిల్కానగర్ డివిజన్ లో వివిధ కాలనీలు,బస్తీలలో సుమారు రూ.59 లక్షల అభివృద్ధి పనులకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా తో కలిసి హాజరయ్యారు.అనంతరం బీరప్పగడ్డ,శ్రీనగర్ కాలనీ,ధర్మపురికాలనీ,బ్యాంక్ కాలనీ,న్యూరామ్ నగర్ కాలనీ,కుమ్మరి కుంట తదితర కాలనీలో సీసీ రోడ్లు,స్ట్రామ్ వాటర్ డ్రై పైప్ లైన్ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...చిల్కానగర్ డివిజన్ లో సుమారు రూ.95 కోట్ల నిధులతో గత నాలుగున్నర సంవత్సరాలలో అభివృద్ధి పనులు చేపట్టామని,ఇంకా చేయవలసిన పనులు ఉన్నాయని,వాటిని కూడా దశలవారీగా పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.కార్పొరేటర్ గీతా మాట్లాడుతూ...జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా పూర్తిచేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు.కొన్ని కాలనీలు,బస్తీలలో సివరేజ్ కొత్త లైన్లు వేయాల్సిన అవసరం ఉన్నదని,దానివల్ల కొన్ని సీసీ రోడ్ల పనులు జాప్యం అవుతున్నాయని తెలిపారు.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,చిల్కానగర్ డివిజన్ కి నిధుల విషయంలో సహాయ సహకారాలు అందజేస్తున్నారని తెలిపారు. చిలుకానగర్ డివిజన్ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మిగతా కాలనీలు,బస్తీలలో పెండింగ్లో ఉన్న అన్ని పనులను దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.వెన్నెల గౌడ్,ఏ.ఈ.రాధిక,వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మహిళా నాయకురాళ్లు పలు కాలనీల బీరప్ప గడ్డ,శ్రీనగర్ కాలనీ,ధర్మపురి కాలనీ,బ్యాంక్ కాలనీ,న్యూరామ్ నగర్ కాలనీ,కుమ్మరికుంట అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు,కమిటీ సభ్యులు,బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మిత్ర అసోసియేట్స్ సౌజన్యంతో కార్వాన్ ధర్బార్ మైసమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు,ఒడిబియ్యం సమర్పిణ

**మరో 5 ప్రాంతాలలో అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పిణ.. మిత్ర కృష్ణ**



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై16 (సూర్యరేఖ)** తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలను ప్రతిబింబించే ఆషాఢ మాస బోనాలను పురస్కరించుకుని కార్వాన్ కేసరిహనున్ మందిరం సర్కిల్ నుండి భారీ జనసందోహంతో డప్పువాయిద్యాలతో మిత్ర అసోసియేట్స్ సౌజన్యంతో 18వ తేది శుక్రవారం 12 గంటలకు కార్వాన్ ధర్బార్ మైసమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలను అందజేసి,ఒడిబియ్యం సమర్పించడం జరుగుతుందని కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్ ఆయిందాల కృష్ణ (మిత్రకృష్ణ) తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మిత్రకృష్ణ బృంద కరదీపిక ఆవిస్కర్నిచ్చి మాట్లాడుతూ...కార్వాన్ ధర్బార్ మైసమ్మ అమ్మవారితో పటు తుల్జా భవాని బంగారు మైసమ్మ మరో 3 ప్రాంతాలలో అమ్మవార్లకు పట్టు వస్త్రాలను అందజేసి ఒడిబియ్యం సమర్పించడం జరుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిధులుగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలంగాణ కాంగ్రేస్ శాసన మండలి కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,రవాణా,బీసీ సంక్షేమం శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,కార్మిక,ఉపాధి శిక్షణ ఫ్యాక్టరీలు గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పార్లమెంటు సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ రెవెన్యూ మరియు గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఖైర్తాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి,ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్,గౌరవ అతిథి పరమేశ్వరి సింగ్ లోధ్,లు పాల్గొని అమ్మవార్లకు పట్టువస్త్రాలు ఒడిబియ్యం సమర్పిస్తారని తెలిపారు. నాయకులూ కార్యకర్తలు స్థానిక భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను జయపార్థం చెయ్యాలని తదనంతరం ఎస్.బి.ఏ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో అతిథులకు సత్కారం నాయకులు కార్యకర్తలు స్థానిక భక్తులకు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అరుణ్ కుమార్, మిత్ర అభిషేక్,ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20న లంగర్‌హౌస్ బాపునగర్ లో జరిగే బోనం,ఘట్టం ఊరేగింపుకు ఎమ్మెల్సీ కవితను ఆహ్వానించిన గరిశె శ్రీకాంత్



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై16(సూర్యరేఖ)**తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే ఆషాఢ మాస బోనాలను పురస్కరించుకుని గోల్కొండ ఎల్లమ్మ ఆలయ ఉత్సవ కమిటీ మాజీ బోర్డు సభ్యులు గరిశె శ్రీకాంత్ అద్వర్యంలో లంగర్‌హౌస్ బాపునగర్‌లో ఈ నెల 20న జరిగే బోనం,ఘట్టం ఊరేగింపు కార్యక్రమాలకు ముఖ్యఅతిదులుగా హాజరుకావాలని కోరుతూ గరిశె శ్రీకాంత్ బృందం కామారెడ్డి,నిజామాబాద్ మాజీ పార్లమెంటు సభ్యురాలు,తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వాన పత్రిక అందజేశారు.ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసినవారిలో శశిధర్,సాయి,అఖిల్ పాల్గొన్నారు.

# పంజా విజయ్ కుమార్ పార్టీ వీడినంత మాత్రాన పార్టీకి ఒరిగేదేమీ లేదు

**బిజెపి అధ్యక్షుడు చంద్రశేఖర్**

**నిజాంపేట,జూలై16(సూర్యరేఖ)** బీసీ నినాదంతో భారతీయ జనతా పార్టీకి పంజా విజయ్ కుమార్ రాజీనామా చేయడం సిగ్గుచేటు అని నిజాంపేట మండల బిజెపి అధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... బీసీ బిడ్డవైన నీవు పార్టీలోకి వచ్చిన మూడు నెలలలోనే భారతీయ జనతా పార్టీ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇచ్చినప్పుడు బీసీలు యాదికి రాలేదా అని ప్రశ్నించారు.పార్టీలో 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలను వదిలేసి పార్టీ నీకు టికెట్ ఇచ్చింది మర్చిపోయావా..!భారతీయ జనతా పార్టీ అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం చేసి దేశంలో అగ్రగామిగా నిలిచిందని బిజెపి పార్టీని వీడినంత మాత్రాన పార్టీ ఒరిగేది ఏమీ లేదన్నారు.నీ సొంత ప్రయోజనాల కోసం పార్టీని వీడినంత మాత్రాన పార్టీకి ఎలాంటి నష్టం వాటిల్లదని వాపోయారు.భారతీయ జనతా పార్టీలో పార్టీ కోసం పార్టీ ప్రతిష్ట కోసం పనిచేసే కార్యకర్తలు ఉంటారు. పార్టీకి ద్రోహం చేసే నాయకులు పార్టీని వీడమే ఉత్తమం అన్నారు. ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికలలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుతో ములక్కాత్ కావడం మాకు తెలవదా అని అన్నారు.బిజెపి పార్టీలో ఉన్నంతవరకు నీవల్ల నష్టమే జరిగింది గానీ లాభం జరగలేదన్నారు.బిజెపి పార్టీ వీడినంతమాత్రాన బిజెపి పార్టీకి ఒరిగేదేమీ లేదు అని, నీలాంటి



నాయకులు పార్టీని శని అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, రామంపేట మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్,పట్టణ అధ్యక్షుడు అవినాష్ గౌడ్,బీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్, మండల ప్రధాన కార్యదర్శిలు నరేష్, శ్రీకాంత్,బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు..



**ఉప్పల్,జూలై16 (సూర్యరేఖ)** ఉప్పల్ సర్కిల్-2 డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన గోధుమల రాజును బుధవారం కాంగ్రెస్ పార్టీ స్టేట్ యూత్ కాంగ్రెస్ మాజీ జనరల్ సెక్రెటరీ గడ్డం రవికుమార్ రామంతాపూర్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ తవిడ బోయిన గిరిబాబు,లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వడివడిగా ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌పై
# మంత్రి కీలక ప్రకటన!

**హైదరాబాద్ :** ఈ ఏడాది దసరా నాటికి ఉప్పల్, నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, కొందరు అధికారులతో కలిసి బుధవారం నాడు ఉప్పల్‌లో ఎలివేటెడ్ కారిడార్ పనులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపరిశీలించారు. చాలా కాలం కింటే ఎలివేటెడ్ కారిడార్ పనులు ప్రారంభమైనా వాటిపై పురోగతి లేదన్నారు. నగరంలోని ప్రముఖ ఎలివేటెడ్ కారిడార్‌లలో ఒకటైన ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు త్వరలోనే పూర్తి కానున్నాయన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యేతో కలిసి కారిడార్ పనులను పరిశీలించిన సందర్భంగా మంత్రి ఈ ప్రకటన చేశారు. హైదరాబాద్ నగర వాహనదారులకు శుభవార్త. నగరంలోని ప్రముఖ ఎలివేటెడ్ కారిడార్‌లలో ఒకటైన ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు త్వరలోనే పూర్తి కానున్నాయి. ఈ మేరకు రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఈరోజు మంత్రి స్థానిక ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డితో కలిసి కారిడార్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. "కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రాజెక్టు ఆలస్యమైందని.. అయితే ఈ ఏడాది దసరా నాటికి కారిడార్‌ను ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఆలస్యానికి ఎవ్వరినీ వ్యక్తిగతంగా బాధ్యులుగా నిలబెట్టాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. ఉప్పల్ చౌరస్తాలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు, ఘట్‌కేసర్, యాదాద్రి, వరంగల్ వైపు వెళ్లే వాహనదారులకు వేగవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు ఈ ఎలివేటెడ్ కారిడార్ రూపుదిద్దుకుంది. ఈ ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మితమవుతోంది. దీని అంచనా వ్యయం రూ. 626.76 కోట్లు కాగా..భూసేకరణ వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది. భూసేకరణకి రూ.



330 కోట్ల నుంచి రూ. 768 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా. నిర్మాణానికి ఎదురైన సవాళ్లు ఈ ప్రాజెక్టు 2017లో ప్రారంభమైనా, అనేక సాంకేతిక, పరిపాలనా కారణాలతో పనులు నెమ్మదించాయి. మొదట ప్రాజెక్టును చేపట్టిన గాయత్రీ సంస్థ వెనక్కు తగ్గడంతో జాప్యం ప్రారంభమైంది. భూసేకరణ, యుటిలిటీల మార్పిడి (విద్యుత్ లైన్లు, నీటి పైపులు మొదలైనవి) వంటి సమస్యలు నిర్మాణాన్ని నిలిపివేశాయి. ఈ ఆలస్యాల కారణంగా రోజూ ఉప్పల్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతూ, ప్రజలు గుంతల రోడ్లపై ప్రయాణిస్తూ తీవ్ర అసౌకర్యాలు అనుభవిస్తున్నారు. ఈ కారిడార్ పూర్తి అయితే హైదరాబాద్ తూర్పు ప్రాంత ప్రజలకు పెద్దగా ఉపశమనం లభిస్తుంది. జాతీయ రహదారి 163 (ఔఊ-163) మీద రాకపోకలు సులభతరం అవుతాయి. ఔట్‌ఘట్, యాదాద్రి, వరంగల్ దిశగా ప్రయాణించే వాహనదారులకు ప్రయాణ సమయం తగ్గుతుంది. ఇది పూర్తి అయిన తర్వాత నగర రహదారి మౌలిక సదుపాయాల్లో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుంది. ఉప్పల్- నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు 2017లో ప్రారంభం కాగా, చాలా కాలం కిందటే వాటి పనులు నిలిచిపోయాయి. నిర్మాణ పనులు మధ్యలోనే పనులు ఆపేయడంతో ప్రాజెక్టు పూర్తి కాలేదు. దాంతో ఈ మార్గంలో వెళ్లే వాహనదారులు చాలా కాలం నుంచి ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా గుంతల రోడ్డు వల్ల ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల కండీషన్ దెబ్బతింటుందని వాహనదారులు చెబుతున్నారు. ఉప్పల్ రింగ్ రోడ్ నుండి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న ఉప్పల్ ఫ్లైఓవర్ పనులను మేడిపల్లి వద్ద పరిశీలించాను.

## ఘనంగా రామంతాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ పుట్టినరోజు వేడుకలు..

**ఉప్పల్,జూలై16(సూర్యరేఖ)** ముదిరాజ్ సంక్షేమ సంఘం రామంతపూర్ అధ్యక్షుడు బుర్ర మహేందర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తిపని సంపత్,భాను ప్రకాష్ రెడ్డి,ముత్తినేని జగదీష్, వెంపటి శీను,కే.లక్ష్మణ్,డి.రాజ్పాల్,శ్రీశైలం,సంతోష్ , మురళి మోహన్,ఎస్.మల్లేష్ యాదవ్,బండారి శ్రీనివాస్,నాగరాజ్ సింగ్,అలివేలు అనురాధ,అనిల్ తదితరులు పాల్గొని మహేందర్ ముదిరాజ్,కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతిక్షణం ప్రజల సేవలో ఉంటూ బీసీల ఐక్యత కోసం కృషి చేస్తున్న మహేందర్ కు అభినందనలు తెలిపారు. జ్యోతిరావు పూలే సేవా సంఘం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ని కలిసిన ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు..


**ఉప్పల్,జూలై16(సూర్యరేఖ)** మల్కాజిగిరి సర్కిల్ నుండి జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ కు బదిలీపై వచ్చి ఉప్పల్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ గా రాజు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీని శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు డీసీతో స్థానికంగా ఉన్న సమస్యలపై చర్చించారు. త్వరలోనే సమస్యలను పరిశీలించి సత్వరమే పరిష్కరిస్తానని డిసి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్, కార్యదర్శి గోసుల విజయ్ కుమార్,డాన్ బిక్షపతి,ఒంపు లక్ష్మణ్,కుమార్ పాల్గొన్నారు.

## ఆస్తుల కోసం ఫ్యామిలీ ఫైట్

**నల్గొండ :** నల్లగొండ జిల్లా మునుగోడు మండలం సింగారం గ్రామానికి చెందిన కోడి చంద్రయ్య, అంజమ్మ దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఉన్న కొద్దిపాటి భూమిని సాగు చేసి ఇద్దరినీ పెంచి పెద్ద చేసి పెళ్లిళ్లు చేశాడు. కూతురు పెళ్లి సమయంలో ఇల్లు కానీ భూమిలో కొంత భాగం కానీ అమ్మి పెళ్లి చేయమని కొడుకు రాములు పెద్ద మనుషుల సమక్షంలో బాండ్ పేపర్ రాసి ఇచ్చాడు. అయితే పెళ్లికి కట్నంగా తామున్న ఇంటిని కూతురికి గిఫ్ట్ డీడ్ చేశాడు తండ్రి. కొద్ది రోజుల తర్వాత కొడుకు రాములు తల్లిదండ్రులిద్దరిని ఇంటి నుండి గెంటి వేయడంతో గ్రామంలో కిరాయి ఇంట్లో జీవనం సాగిస్తున్నారు. వృద్ధాప్యంలో ఉన్న తమకు కొడుకు రాములు ద్వారా మెయింటెనెన్స్ ఇప్పించాలని చంద్రయ్య దంపతులు ఆర్డీఓను కోరారు. అధికారుల ఆదేశాలు మేరకు ఉన్న భూమిలో కొంత భాగాన్ని కొడుకుకు ఇవ్వాలని, మిగిలిన భాగాన్ని తండ్రి చంద్రయ్య తీసుకునేలా గ్రామ పెద్దలు తీర్మానించారు. తిరిగి కొంతకాలంగా మిగిలిన భూమిని కూడా తనకు ఇవ్వాలంటూ వేధిస్తున్నాడని తండ్రి చంద్రయ్య వాపోతున్నాడు. వృద్ధాప్యంలో ఉన్న తమను? భూమికోసం కొడుకు రాములు ఇబ్బందులు పెడుతున్నాడంటూ మునుగోడు తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగాడు. ఇంటిని ఖాళీ చేయకుండా వ్యవసాయ భూమిలోకి రానివ్వకుండా ఇబ్బందులు పెడుతున్నాడని తల్లిదండ్రులు వాపోతున్నారు. అధికారుల స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. తల్లిదండ్రులు తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగగా, కొడుకు కూడా గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఫ్లెక్సీతో ధర్నాకు దిగాడు. చెల్లెలు అలివేలు వివాహానికి ముందే కొన్నేళ్లుగా ఉమ్మడిగా ఉంటున్న ఇంటిని తనకు తెలియకుండా తండ్రి చంద్రయ్య.. చెల్లెలు అలివేలు పేరిట గిఫ్ట్ డీడ్ చేశాడని కొడుకు రాములు వాపోతున్నాడు. అధికారులకు ఎప్పుడు సమాచారం ఇచ్చి ఇంటిని ఖాళీ చేయాలంటూ తన తండ్రి తనను ఇబ్బందులు పెడుతున్నాడని రాములు అంటున్నాడు. ఇంటిని ఖాళీ చేయాలనీ పోలీసులతో ఇబ్బందులు పెడుతున్నాడని రాములు వాపోయాడు. ఈ వివాదంపై కోర్టును ఆశ్రయిస్తానని రాములు చెబుతున్నాడు. మొత్తానికి ఆస్తికోసం ఇటు తండ్రి అటు కొడుకు ఆందోళనలు అధికారులకు తలనొప్పులు తెచ్చిపెడుతోంది.

# రాష్ట్రంలోనే తెలంగాణ విశ్వవిద్యాలయం అగ్రభాగాన ఉంది
## గవర్నర్ మరియు ఛాన్సలర్ మాన్య జిష్ణుదేవ్ వర్మ

తెలంగాణ విశ్వవిద్యాలయంలో ప్రతిష్టాత్మకమైన రెండవ స్నాకోత్సవం విజయవంతం మైందని వైస్ -ఛాన్సలర్ ఆచార్య టి యాదగిరిరావు తెలిపారు. విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన స్నాతకోత్సవ ప్రాంగణంలో స్నిఫర్ డాగ్ స్క్వాడ్ బృందం, బాంబు డిస్పోజల్ టీం, మరియు ఇంటలిజెన్స్ అధికారులు పర్యవేక్షణలో భారీ బందోబస్తు మధ్య అంగరంగ వైభవంగా స్నా తకోత్సవం పూర్తయింది. ఈ సందర్భంగా గవర్నర్ మరియు విశ్వవిద్యాలయ చాన్సలర్ విష్ణుదేవ్ వర్మ కి ఏడవ పటాలపు గాడ్ ఆఫ్ హోనర్ టీం మరియు బ్యాండ్ టీంఆర్ఎస్ఐ కొమ్ము శ్రీకాంత్ ఆధ్వర్యంలో గౌరవ వందనం సమర్పించినారు. అనంతరం గవర్నర్ మరియు విశ్వవిద్యాలయ కులపతి జిష్ణుదేవ్ వర్మ నాతకోత్సవాన్ని ఉద్దేశిస్తూ ప్రసంగిస్తూ రాష్ట్రం పేరుతో ఏర్పాటుచేసిన తెలంగాణ విశ్వవిద్యాలయానికి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని గర్వంగా చెప్తున్నానని తెలిపారు. చైతన్యవంతమైన ఈ మట్టిలోని ప్రజల ఆకాంక్షలు, సామర్థ్యాలు విశ్వవి ద్యాలయ అభివృద్ధిలో స్ఫూర్తినిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ విశ్వవిద్యాలయం సాధించిన విజయాలు, విశేషమైన ప్రగతి పూర్వకమైన సంఘటనలు రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచాయ న్నారు. 2006లో ఆరు కోర్సులతో ప్రారంభమై నేడు ఏడు విభాగాలలో 24 ఉపవిభాగాలుగా 31 కోర్సులతో బిక్నూరు సారంగపూర్ క్యాంపస్లతో సహా ఇక్కడ ప్రధాన క్యాంపస్ లో విద్యా వికాసం చెందడం ఆనందంగా ఉందని తెలిపారు. గడిచిన 19 సంవత్సరాల కాలంలో ఇక్కడి అధికారులు అధ్యాపకులు, విద్యార్థులు పరిశోధకుల ఉమ్మడి కృషి అంకితభావం ప్రతిబింబిస్తుందన్నారు. స్నాతకోత్సవ ఏర్పాట్లు కేవలం విద్యాపరమైన లక్ష్యసాధన మాత్రమే కాదని విశ్వవిద్యాలాయంలో నాణ్యమైన, సాంకేతిక విద్య, ఉపాధి కల్పించే భవిష్యత్ ప్రయాణానికి మార్గాన్ని నిర్దేశిస్తుందన్నారు. 2023 - 24 రాష్ట్ర ఆర్థిక సర్వే ప్రకారం 51 శాతం పట్టభద్రులు దేశానికి నైపుణ్యాల కొరత తీరుస్తూ ఉద్యోగాలు పొందుతున్నారన్నారు. ఈ విశ్వవిద్యాలయం అనేకమైన, ఆశాజనకమైనటువంటి పారిశ్రామిక విద్యాపరమైన సంబంధాలతో ముందుకు పోవడం స్వాగతించాల్సిందన్నారు . ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చెప్పినట్లు విద్య యొక్క అంతిమ లక్ష్యం సృజనాత్మకమైన మానవుని తయారు చేయడంతో పాటు , ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటూ




చారిత్రాత్మకమైన అభివృద్ధిని స్పృశించడం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొఠారి కమిషన్ లో చెప్పినట్లుగా దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్ద పడుతుందనేది విశ్వవిద్యాలయ విజయాలు రుజువు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన భారత రసాయన శాస్త్ర సాంకేతిక సంస్థ మాజీ డైరెక్టర్ ఆచార్య శ్రీవారి చంద్రశేఖర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం నుండి బయటకు వెళ్లిన ప్రతి విద్యార్థికి ఆందోళనతో పాటు అవకాశాలు కనిపిస్తాయి అన్నారు. ఆందోళన చెందకుండా అవకాశాల వైపు పరిగెత్తాలి అన్నారు. వర్తమాన కాలంలో అనేక అవకాశాలతో విద్యార్థులు తమ నైపుణ్యాలను, కౌశలాలను, అభిరుచులను ఉపయోగించుకొని అనేక రకాలుగా స్థిరపడే అవకాశం ఉందన్నారు. వారి వారి శక్తి సామర్థ్యాల మేరకు, అభిరుచి మేరకు కొందరు పరిశోధకులుగా మరికొందరు పారిశ్రామికవేత్తలుగా వ్యవ స్థాపకులుగా ప్రజాసేవకులుగా విద్యావేత్తలుగా ఉన్నత ఉన్నతంగా స్థిరపడుతున్నరన్నారు. విద్యార్థులు ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సింది జీవితమనేది పందెం లాంటిది కాదని ఇది ఒక ప్రయాణం మాత్రమేనని గుర్తు చేసినారు. ఈ ప్రయాణానికి సమయస్ఫూర్తి లోతైన అధ్యయనం తో పాటు తీసుకునే నిర్ణయాలు మీద భవిష్యత్ నిర్ణయం జరుగుతుందని తెలిపారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఈ యాదగిరిరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో కొనసాగుతున్న కోర్సుల వివరాలతో పాటు అవస్థాపన సౌకర్యాలను సమగ్రంగా తెలియజేసినాడు. విశ్వవిద్యాలయంలో సమీప భవిష్యత్తులో ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పరిపాలనా భవనము 500 మంది విద్యార్థినిలకు అన్ని రకాల వసతులు ఉండే విధమైన బాలికల హాస్టల్ ను, వెయ్యి మంది కెపాసిటీతో ఉండే ఆడిటోరియం అన్ని హంగులతో క్రీడా మైదానం అభివృద్ధి లాంటి భవిష్యత్ ప్రణాళికలను తెలియజేశారు. విశ్వవిద్యాలయం విస్తరణలో భాగంగా విశ్వవిద్యాలయ పరిధిని నిజామాబాదు కామారెడ్డి నుండి ఆదిలాబాద్ నిర్మల్ జిల్లాలకు విస్తరించే కృషి చేస్తానన్నారు. ఈ విశ్వవిద్యాలయ మౌలికమైన అభివృద్ధి, ప్రజా ప్రతినిధులతో పాటు, బోధన బోధనేతర సిబ్బంది యొక్క కృషి మీదనే ఆధారపడుతుందని తెలియజేశారు. ఈ స్నాతకోత్సవంలో 15 విభాగాలలో 2014 నుండి 2023 వరకు 132 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందించినారు. 156 మంది పరిశోధకులకు డాక్టరేట్ పట్టాలనిచ్చి నారు. ఈ స్నాతకోత్సవంలో డీన్స్ ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్, ప్రొఫెసర్ అపర్ణ, ప్రొఫెసర్ రాంబాబు, ప్రొఫెసర్ లావణ్య, ప్రొఫెసర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ స్నాతకోత్సవంలో ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల, ప్రొఫెసర్ హారతి, ప్రొఫెసర్ నాగరాజు, ప్రొఫెసర్ కనకయ్య, ప్రొఫెసర్ విద్యావర్ధిని, ప్రో అరుణ ప్రొఫెసర్ నాగరాజు పాత, పి ఆర్వో డైరెక్టర్ డా. ఏ పున్నయ్య లతో పాటు బోధన బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులు ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయి



**హైదరాబాద్ :** బంజారాహిల్స్ లోని తన నివాసంలో యూపీఎఫ్ నాయకులు, 72 కులాల ప్రతినిధులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సమావేశం అయ్యారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ 25 వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుంది. ఆ 25 వేల పదవుల్లో సగం మంది మన ఆడబిడ్డలకే అవకాశం దక్కుతుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు సబ్ కోటా కల్పించాలని అన్నారు. సర్పంచులు, ఎంపీపీలుగా ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయి.. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం ఎంత ముఖ్యమో.. రాజకీయ అవకాశాలు దక్కని వారికి పదవులు దక్కేలా సబ్ కోటా ఇవ్వడమూ అంతే ముఖ్యం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలి.. అది కేంద్రం పరిధిలో ఉంటుంది.. రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్ లో ఉన్నాయి. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ కేబినెట్ చేసిన సవరణ తీర్మానం గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్నది.. గవర్నర్ గారు కేబినెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసి గెజిట్ జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. గవర్నర్ ఆర్డినెన్స్ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం కేవియట్ వేయకుంటే ఎవరైనా కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లకు అడ్డు తగిలే ప్రమాదమున్నది.. ఆ అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలి. రిజర్వేషన్లను పెంచుతూ చట్ట సవరణ చేసే అధికారం కేంద్రం పరిధిలో ఉంటే.. ఉన్న రిజర్వేషన్లలో సబ్ కేటగరైజేషన్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే. రాజకీయ అవకాశాలు దక్కని కులాల నుంచి సర్పంచులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్ లు కావాలంటే సబ్ కేటగరైజేషన్ ఒక్కటే మార్గమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవియెట్ వేయకుండా ఆర్డినెన్స్ ఇస్తే.. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడుతాం.. దీనిపై న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. ప్రభుత్వం ఫీ రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వకుండా విద్యార్థులు, వారి తల్లిదండ్రులను వేధిస్తోంది.. వెంటనే రూ.8 వేల కోట్ల ఫీ రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని అన్నారు.

# జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,జమ్మికుంట సామాజిక ఆస్పత్రి సందర్శన

**జమ్మికుంట :** జమ్మికుంట సామాజిక ఆసుపత్రి పరిధిలో మహిళలందరికీ ఆరోగ్య మహిళా ఉచిత వైద్య పరీక్షలు వేగవంతం చేయాలని, ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించారు. వార్డులు, ఓపి విభాగం, ల్యాబ్, మెడికల్ స్టోర్స్, లేబర్ రూమ్ సందర్శించారు. వార్డులు పరిశీలించి రోగులతో మాట్లాడారు. ఆస్పత్రి సిబ్బంది వారికి అందిస్తున్న సేవలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్యాధికారులు, మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే



గర్భిణీలకు ముందస్తు జాగ్రత్తలు సూచించాలని, వైద్య సహాయం అవసరం అనుకుంటే గర్భిణీలను ప్రసవ గడువు కంటే ముందే ఆస్పత్రిలో చేర్చుకోవాలని అన్నారు. ప్రతి నెలా ఓపి, ఐపి, ఆయుష్మాన్ భారత్, ఆరోగ్య మహిళ, డెలివరీల నెలవారి నివేదికలను సిద్ధం చేసి పంపాలని అన్నారు. రోగుల పట్ల మానవీయకోణంలో వ్యవహరించి వారికి సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, ముఖ్యంగా బీపీ, షుగర్ సంబంధిత మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నప్పటికీ ప్రైవేటులో కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఉచితంగా మందులు తీసుకునేలా చూడాలని సూచించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో 13 సంవత్సరాలు నిండిన మహిళలు, బాలికలందరికీ అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి బీపీ షుగర్ థైరాయిడ్ వంటి మందులను అందించాలని అన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు వివిధ రకాల ఆరోగ్య సేవలు సులభంగా అర్థమయ్యే విధంగా బోర్డులు డిస్ప్లే చేయాలన్నారు.



# రష్మిక 'గర్ల్‌ఫ్రెండ్' నుంచి తొలి పాట రిలీజ్

సాధారణంగా డ్యాన్స్ అనగానే గంతులు వేయడం లాంటి స్టెప్స్ చాలా వరకు ఉంటాయి. కానీ రష్మిక మాత్రం కాస్త డిఫరెంట్ సాంగ్‌లో కనిపించింది. డ్యాన్స్ కూడా అందుకు తగ్గట్లే ఉంది. ఈమె ప్రధాన పాత్రలో నటించిన 'ద గర్ల్ ఫ్రెండ్' మూవీ త్వరలో థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే తొలి పాటని రిలీజ్ చేసి ప్రమోషన్స్ మొదలుపెట్టారు. 'నదివే' అంటూ సాగిన ఈ పాట.. ప్రేమ సాహిత్యం తరహాలో వెరైటీగా ఉంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రష్మిక లీడ్ రోల్ కాగా, 'దసరా' ఫేమ్ దీక్షిత్ శెట్టి ఈమె సరసన నటిస్తున్నాడు. యానిమల్, పుష్ప 2, ఛావా తదితర సినిమాలతో పాన్ ఇండియా వైడ్ బ్లాక్ బస్టర్స్ అందుకున్న రష్మిక చేసిన లేడీ ఓరియెంటెడ్ మూవీ ఇది. అల్లు అరవింద్ నిర్మించారు. తాజాగా రిలీజ్ చేసిన పాట చూడటానికి వినటానికి బాగానే ఉంది. మూవీని సెప్టెంబరు 5న విడుదల చేయాలనే ఆలోచనలో నిర్మాతలు ఉన్నట్లు తెలుస్తోంది.

# బ్లాక్ డ్రెస్సులో శ్రద్ధా దాస్ అందాల విందు





# 'స్పిరిట్' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా

ఇంటర్నెట్ డెస్క్: ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు నటి త్రిప్తి డిమ్రి ఆమె నటించిన 'ధడక్ 2' ఆగస్టు 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన అప్‌కమింగ్ చిత్రాల గురించి పంచుకున్నారు. సందీప్ వంగా దర్శకత్వంలో తాను నటించిన 'స్పిరిట్' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. "విభిన్నమైన కథల్లో నటించినప్పుడే నటిగా ఎదుగుదల ఉంటుంది. ఇండస్ట్రీలోని టాలెంటెడ్ డైరెక్టర్ల సినిమాల్లో నటించే అవకాశం రావడం గొప్ప బహుమతి. వేర్వేరు వ్యక్తులతో పనిచేయడం మంచి అనుభవం. వారి నుంచి ఎన్నో కొత్త విషయాలు నేర్చుకోవచ్చు. అవి కెరీర్‌కు ఎంతో ఉపయోగపడతాయి. నేను విశాల్ భరద్వాజ్ దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నాను. ఈ ఏడాదిలోనే అది విడుదల కానుంది. దానితో పాటు 'స్పిరిట్'లో నటిస్తున్నా. దీన్ని సందీప్ వంగా గొప్పగా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం విడుదల కోసం ఉత్సాహంగా ఉన్నాను. 'స్పిరిట్' ఓ అందమైన చిత్రం" అని త్రిప్తి తెలిపారు. జాన్వీ కపూర్ తొలి సినిమా 'ధడక్'. విజయవంతమైన ఈ రొమాంటిక్ ఫిల్మ్‌కు సీక్వెల్‌గా 'ధడక్ 2' రూపొందింది. అయితే ఈ సీక్వెల్‌లోనూ జాన్వీ నటిస్తారని అనుకున్నారు. అయితే ఆమెకు బదులుగా త్రిప్తిని తీసుకున్నారు దర్శకుడు. షాజియా ఇక్బాల్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ధడక్'లో సిద్ధాంత్ చతుర్వేది సరసన త్రిప్తి కనిపించనున్నారు. ఇక ప్రభాస్ హీరోగా రానున్న 'స్పిరిట్' సినిమా కోసం సందీప్ వంగా మొదట దీపికా పదుకొణెను సంప్రదించినట్లు వార్తలు వచ్చాయి. తర్వాత కొన్ని రోజులకు ఈ ప్రాజెక్ట్‌లో త్రిప్తిని తీసుకుంటున్నట్లు టీమ్ ప్రకటించడం గమనార్హం.



# అవకాశాల వేటలో సక్సెస్‌ఫుల్ హీరోయిన్

ఒక్కోసారి సక్సెస్‌ఫుల్ నటి అని ముద్ర వేసుకున్నా అవకాశాలు ముఖం చాటేస్తుంటాయి. నటి ప్రియాంక మోహన్ పరిస్థితి ఇప్పుడు ఇలానే ఉంది. ఈ కన్నడ భామ మాతృభాషతో పాటు తెలుగు, తమిళం భాషల్లోనూ నటిస్తూ దక్షిణాది కథానాయకిగా పేరు తెచ్చుకున్నారు. ఈమె 2019లో కన్నడ చిత్రంతో కథానాయకిగా ఎంట్రీ ఇచ్చారు. ఆ తరువాత తెలుగులో నాని గ్యాంగ్‌లీడర్ చిత్రంలో నటించే అవకాశాన్ని అందుకున్నారు. ఆ చిత్రం ఓకే అనిపించుకుంది. ఆ తర్వాత తమిళంలో శివకార్తికేయన్‌కు జంటగా డాక్టర్, డాన్ చిత్రాల్లో వరుసగా నటించి మంచి విజయాన్ని అందుకున్నారు. అంతేకాకుండా గ్లామర్‌కు దూరంగా పక్కింటి అమ్మాయి ఇమేజ్‌ను సంపాదించుకున్నారు. ఇలా సూర్యతో ఎదర్కుమ్ తుణిందవన్ (ఈటీ), ధనుష్ సరసన కెప్టెన్ మిల్లర్ వంటి చిత్రాల్లో నటించి పాపులర్ అయ్యారు. ఆ మధ్య తెలుగులో నాని సరసన 'సరిపోదా శనివారం' చిత్రంలో నటించి మరో హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నారు. అలాంటిది ఆ తరువాత అవకాశాలు కరువయ్యాయి. నటుడు ధనుష్ దర్శకత్వం వహించి నిర్మించిన 'జాబిలమ్మా నీకు అంత కోపమా' చిత్రంలో ప్రత్యేక పాటలో నటించారు. అంతే ఆ తరువాత తమిళంలో మరో అవకాశం రాలేదు. తెలుగులోనూ ఓజీ అనే ఒకే ఒక్క చిత్రం చేతిలో ఉంది. దీంతో మడి కట్టుకొని కూర్చుంటే ప్రయోజనం ఉండదని గ్రహించారో ఏమోగానీ గ్లామర్‌కు తెర రేపింది. తాజాగా వివిధ భంగిమల్లో ఫొటోలు తీయించుకుని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసింది. అందులో కొన్ని బ్లాక్ అండ్ వైట్ ఫొటోలు చోటు చేసుకున్నాయి. ఈ ఫొటోలు ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి.

# క్రైమ్ థ్రిల్లర్ 'ఆ గ్యాంగ్ రేపు 3' ట్రైలర్ రిలీజ్



వైరల్ షార్ట్ ఫిల్మ్ 'ఆ గ్యాంగ్ రేపు' సిరీస్ నుంచి మూడో భాగం, 'ఆ గ్యాంగ్ రేపు-3' ట్రైలర్ విడుదలైంది. ఇది త్వరలోనే ప్రముఖ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఇంతకు ముందు 45 మిలియన్లకు పైగా వ్యూస్‌తో 'ఆ గ్యాంగ్ రేపు' వైరల్ అవగా, దానికి కొనసాగింపుగా వచ్చిన 'ఆ గ్యాంగ్ రేపు-2' కూడా విమర్శకుల ప్రశంసలు పొందింది. దర్శకుడు యోగి కుమార్ ఈ క్రైమ్ థ్రిల్లర్‌ను ఎంతో భావోద్వేగంగా, వాస్తవానికి దగ్గరగా, ప్రేక్షకుల హృదయాలకు హత్తుకునేలా తెరకెక్కించారు. గతంలో ఆయన దర్శకత్వం వహించిన తొలి ఫీచర్ ఫిల్మ్ 'లవ్ యూ టూ' కూడా ఓటీటీలో మంచి ఆదరణ పొందింది. 'ఆ గ్యాంగ్ రేపు-3'తో దర్శకుడిగా తనకు మరింత గుర్తింపు వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో నరేన్ అన్నసాగరం మరియు ప్రీతి సుందర్ హీరో హీరోయిన్లుగా నటించారు. సహచర ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నోక్షియస్ నాగ్స్ నిర్మించిన ఈ చిత్రానికి, నాని ఐనవెల్లి అందించిన హ్యాండ్ హెల్డ్ స్టైల్ సినిమాటోగ్రఫీ విజువల్స్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చింది. కథన వేగం, మూడ్‌ను పక్కాగా నిలబెట్టిన ఎడిటర్ అనిల్ కుమార్ జల్లు ఎడిటింగ్, సినిమా టెన్షన్‌ను అద్భుతంగా పటిష్టం చేసింది. 2017లో మొదటి షార్ట్ ఫిల్మ్ అవార్డు గెలుచుకున్న, కన్నడ హిట్ 'షుగర్ ఫ్యాక్టరీ'కి సంగీతం అందించిన కబీర్ రఫీ అందించిన నేపథ్య సంగీతం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్, విడుదల తేదీ త్వరలో ప్రకటించబడతాయి. ఈ సందర్భంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో నటుడు, కొరియోగ్రాఫర్ ఆటా సందీప్ మాట్లాడుతూ.. 'ఆ గ్యాంగ్ రేపు' షార్ట్ ఫిల్మ్‌గా వైరల్ అయ్యింది. దాని రెండో భాగంలో నేను నటించాను, అది కూడా బాగా హిట్టయ్యింది. 'ఆ గ్యాంగ్ రేపు 3' కోసం కూడా అడిగారు, కానీ నేను ఒప్పుకోలేదు. నేను కొరియోగ్రాఫర్‌గానే ఉండాలనుకుంటున్నాను. ఇంత బోల్డ్‌గా ఉన్న పాత్రను చేయాలనుకోలేదు. అందుకే ఈ సినిమా చేయలేదు. చాలా కారణాలతో ఈ సినిమా చేయలేదు. ఈ టీమ్‌తో నాకు చాలా మంచి స్నేహం ఉంది. ఫీచర్ ఫిలిం చేసి, కథ నచ్చి ఓటీటీ కోసం మంచి ప్యాషన్‌తో ఈ సినిమా చేశారు. ఈ ట్రైలర్ చాలా బోల్డ్‌గా ఉంది. నేడు సమాజంలో జరుగుతున్న పరిణామాలను కూడా ఈ సినిమాలో దర్శకుడు చర్చిస్తున్నాడు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,